హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
విడిప్రతిక - 0-25 పైసలు

	విజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరమునకు —	రు 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

ఉదయం *

హైదరాబాదు
మంగళవారం
12-8-1975

THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 132
పుటలు: 4
వెల: 25 పైసలు

దైవ దర్శనం
అసలైన దైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవపూజచేస్తే ఫలితం లేకపోగా, మానవరోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వారి ప్రియశిష్యులకు చెప్పిన అనేక దైవరహస్యాలు "దైవదర్శిని" పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీ భక్తిశ్రద్ధలకు తగ్గ ఫలితాలతో మీ బాధల విముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10. పోస్టేజి రూ 2. దేశసేవ, ఏలూరు-2 ఆంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

39వ సవరణ పైసవాలుకు రాజ నారాయణ సన్నాహం: ప్రధాని కేసు 25 తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల కేసు విచారణను సుప్రీంకోర్టు వారు ఆగస్టు 25వ తేదీకి వాయిదా వేశారు. 39వ రాజ్యాంగ సవరణను, ఎన్నికల చట్టాన్ని సవరిస్తూ తాజాగా చేయబడిన చట్టాన్నీ సవాలు చేయదలచామని శ్రీ రాజనారాయణ్ వక్కాణ సుప్రీంకోర్టుకు విన్నవించిన మీదట విచారణ వాయిదా వేయబడింది.

ప్రధానమంత్రి పక్కాన న్యాయవాదిగా హాజరైన మాజీ న్యాయమంత్రి శ్రీ అశోక్ సేన్ తాజాగా చేయబడిన రెండు చట్టాల గెజెట్ ప్రకటనలను సుప్రీంకోర్టుకు సమర్పించారు. 1971 ఎన్నికల్లో రేబరేలీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు శ్రీమతి గాంధి ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు యిచ్చిన తీర్పు పార్లమెంటు తాజాగా ఆమోదించిన రాజ్యాంగ సవరణ బిల్లు దృష్ట్యా చెల్లదని శ్రీ అశోక్‌సేన్ సుప్రీంకోర్టుకు విన్నవించారు.

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై శ్రీమతి గాంధి చేసిన అపీలును ఆమోదించాలనీ శ్రీమతి గాంధి ఎన్నికల ప్రత్యర్థి శ్రీ రాజనారాయణ్ దాఖలు చేసిన క్రాస్ అపీలును త్రోసివేయాలనీ శ్రీ అశోక్‌సేన్ వాదించారు.

అయిదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం శ్రీ అశోక్‌సేన్ వాదాన్ని విని ధర్మాసనానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రాయ్ అధ్యక్షత వహించారు. ధర్మాసనంలోని మిగిలిన సభ్యులు న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా, న్యాయమూర్తి శ్రీ కె. ఎం. నూర్ఘా, న్యాయమూర్తి శ్రీ ఎం. హెచ్. బేగ్, న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్.

39వ రాజ్యాంగ సవరణను ఉదహరిస్తూ శ్రీ సేన్ పార్లమెంటుకు ప్రధాని ఎన్నిక చెల్లదని యే కోరు ఎలాంటి తీర్పు యిచ్చిన అన్నివిధాలా ఆ ఎన్నిక చెల్లుబాటు కాగలదని వాదించారు. అంతేకాక ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని ఉత్తర్వు చేయటానికి ఆధారభూతమైన కారణాలు కూడ చెల్లుబాటు కావని ఆయన అన్నారు.

శ్రీ రాజనారాయణ్ పక్కాన హాజరైన న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ 39వ రాజ్యాంగ సవరణను తాము సవాలు చేయదలచామని తెలియచేశారు. ఈ సవరణ రాజ్యాంగపు ప్రాతిపదిక వ్యవస్థనే మార్చగలదనీ, అందువల్ల యిలాంటి చట్టాన్ని చేసే అధికారం పార్లమెంటుకు లేదనీ, ఈ కారణంపై సవాలు చేయదలుస్తున్నామనీ ఆయన అన్నారు.

ప్రధాని ఎన్నికపై వచ్చిన వివాదాన్ని నిర్ధారించే అధికారాన్ని సుప్రీంకోర్టు నుండి తొలగించి మరొక వ్యవస్థకు అప్పగించాలని 39 వ రాజ్యాంగ సవరణ ఉద్దేశిస్తున్నదనీ, ఆమేరకు ఈ సవరణ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం అధికారం త్రోసిరాజంటున్నదనీ శ్రీ శాంతిభూషణ్ వాదించారు.

రాజ్యాంగపు ప్రాతిపదిక వ్యవస్థలోని మార్పులకు సంబంధించి ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే సుప్రీంకోర్టు వారు ప్రాథమిక హక్కుల కేసులో రాజ్యాంగ ప్రాతిపదిక వ్యవస్థను నిర్వచించారనీ, 39 వ సవరణ ఆ నిర్వచనకు భంగం కలిగించదనీ సుప్రీంకోర్టు ధర్మాసనం భావిస్తే అంతటితో ఆ విషయం సరిసమాప్తం కాగలదనీ అన్నారు. అయితే ఈ సవరణ ప్రాతిపదిక వ్యవస్థకు భంగం కలిగిస్తుందని అయిదుగురు న్యాయమూర్తులు గల ధర్మాసనం భావిస్తే, విషయం పరిశీలనకు పూనుకోవచ్చని ఆయన అన్నారు.

రాజ్యాంగపు ప్రాతిపదిక వ్యవస్థ యేదో సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన తరుణం వచ్చిందనీ, అలా నిర్ణయిస్తే పార్లమెంటుకు తన అధికారాలు ఏవో విదితం కాగలవనీ శ్రీ డే అన్నారు.

పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించిందనీ, ఆ పద్ధతిలో పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించలేకపోతే నిష్ప్రయోజనం ద్వారా మాత్రమే రాజ్యాంగం సవరించబడే పరిస్థితికి దారి ఏర్పడబడవచ్చనీ శ్రీ డే అన్నారు.

ఉభయపక్షాల న్యాయవాదుల వాదాన్నీ, అటార్నీ జనరల్ వివరణనూ విన్నమీదట ధర్మాసనాన్ని అధిష్ఠించిన న్యాయమూర్తులు 39 వ రాజ్యాంగ సవరణనూ, ఎన్నికల చట్టాల సవరణ చట్టాన్నీ ఏ కారణాలపై సవాలు చేయదలుస్తున్నదీ ఆగస్టు 20 నాటికి వ్రాతపూర్వకంగా సమర్పించాలని రాజనారాయణ్ న్యాయవాది శ్రీ శాంతి భూషణ్‌ను ఆదేశించారు.

శ్రీ శాంతిభూషణ్ చేసిన ఒక అభ్యర్థనను తిరస్కరిస్తూ నిర్ధారణ అన్నది ప్రధానంగా న్యాయ సంబంధమైన విషయాల పైనే జరుగుతుంది కాబట్టి 25వ తేదీన శ్రీ రాజనారాయణ్ కోర్టుకు రిగా హాజరు కావలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

ప్రధాని ఎన్నికల కేసు విచారణ యివాళ సుప్రీంకోర్టులో 45 నిముషాల పాటు సాగింది. విచారణ ఆరంభంలో శ్రీ సేన్ అలహాబాద్ హైకోర్టు శ్రీమతి గాంధి ఎన్నికను రెండు సాంకేతిక విషయాలపై కొట్టివేసిందని అన్నారు. వివాదాస్పదంగా పరిణమించిన ఈ తీర్పులో న్యాయవ్యవస్థ నుడిపడి వుందని ఆయన వివరించారు.

ఈ పరిస్థితిలో బాధ్యతను స్వయంగా స్వీకరించి తీర్పు వల్ల తలఎత్తిన సమస్యను పరిష్కరించటం సముచితం కాగలదని పార్లమెంటు భావించిందనీ, అందువల్లనే రాజ్యాంగాన్నీ, ఎన్నికల చట్టాన్నీ సవరించటం జరిగిందనీ ఆయన వివరించారు.

ఆతరువాత ఆయన రెండు సవరణ చట్టాలలోని వివిధ అంశాలను వివరించారు. రాజ్యాంగ సవరణ చట్టం దృష్ట్యా కోర్టు వారు ప్రధాని ఎన్నికల కేసును విచారించటానికి వీలులేదని అన్నారు.

హర్యానా అడ్వకేట్ జనరల్ శ్రీ జగన్నాథ్‌కౌశల్, శ్రీ ఎం. గుజధర్, శ్రీ జె. వి. దాదా భాంజీ శ్రీ సేన్‌కు సహాయకులుగా హాజరైనారు.

కరీంనగర్ జిల్లా పరిషత్తు సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నర్ శ్రీ ఎస్, ఓబులరెడ్డి, ప్రక్కన వున్నవారు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు.

పాగా పుల్లారెడ్డి కేసు పునర్విచారణ: హైకోర్టు ఆదేశం

హైదరాబాదు, ఆగస్టు 11: శాసన సభ్యుడు శ్రీ పాగా పుల్లారెడ్డిపైగల క్రిమినల్ కేసును తిరిగి విచారణకు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సి. చెన్న కేశవరెడ్డి అలంపురం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటును ఆదేశించారు. శ్రీ పుల్లారెడ్డి శాసన సభ్యులేగాక, కాంగ్రెస్ పక్షం కార్యదర్శి, న్యాయవాది గానూడాను. తనపై నిందితునిపైగల కేసును ఉపసంహరించుకోడానికి ప్రాసిక్యూటర్‌కు అనుమతి నిస్తూ మేజిస్ట్రేటు చేసిన వుత్తరువును త్రోసిపుచ్చినట్టయింది.

పోలీసులు శ్రీ పుల్లారెడ్డిపై భారత శిక్షాస్మృతి 419, 465, 471 సెక్షన్ల క్రింద కేసుపెట్టారు.

ఈ కేసులో దరఖాస్తుదారు డా. విక్రంసింహారెడ్డి. శ్రీ పుల్లారెడ్డి తన భూములను చూసుకుంటూవుండేవారని, ఆయన అనధికారంగా తన భూముల హక్కులపై ప్రభుత్వ రుణాలు తీసుకున్నారని తన సంతకాన్ని దొంగతనంగా కాపీచేసి, తన భూములను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ దుర్వినియోగం చేశారని డా. రెడ్డి వ్రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

1972 లో శ్రీ పుల్లారెడ్డి తమపై విచారణను రద్దు చేయవలసిందిగా కోరుతూ హైకోర్టుకు రెండు అర్జీలు పెట్టుకున్నారు. హైకోర్టు ఈ రెండు అర్జీలనూ కొట్టివేసింది. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంపై 1974 లో నిందితుని ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించడానికి అనుమతిని కోరుతూ మేజిస్ట్రేటు ముందు ఒక అర్జీ దాఖలు చేయబడింది.

మేజిస్ట్రేటు ఉపసంహరణను అనుమతిస్తూ శ్రీ పుల్లారెడ్డిని విడుదల చేశారు.

కేసును ఉపసంహరిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తరువు గురించి ఫిబ్రవరిలో శాసన సభ సమావేశం జరిగినప్పుడు గూడా తర్జన భర్జన జరిగింది.

డా. విక్రంసింహారెడ్డి రివిజన్ దరఖాస్తు పెట్టిన మీదట హైకోర్టు న్యాయమూర్తి కేసును తిరుగదోడవలసిందిగా ఈ ఆదేశాన్ని జారీ చేశారు.

కేసు ఉపసంహరణకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలు చేసిన అర్జీ, ప్రభుత్వ ఆదేశం గూడా స్పష్టంగా లేనప్పటికీ అభిప్రాయాన్ని న్యాయమూర్తి ఈ ఉత్తరువులో వ్యక్తం చేశారు. క్రిమినల్ కేసును ప్రభుత్వం అణచివేయడానికి గల కారణాలను బహిరంగపరచవలసివున్నదని, ఇట్టి నిరంకుశమైన చర్యను నిరోధించవలసిన బాధ్యత ఇటువంటి తీవ్రమైన నేరాలకు శిక్ష పడకుండా తప్పించుకునే అవకాశం లేకుండా చూడవలసిన బాధ్యత క్రిమినల్ కోర్టుల మీద వున్నదని న్యాయమూర్తి అభిప్రాయ పడ్డారు.

అయితే ఈ ఉత్తరువు వల్ల తగు కారణాలు చూపిస్తూ విచారణ ఏ స్థితిలో వున్నప్పుడయినా నిందితుని విచారణను ఉపసంహరించవలసిందిగా తిరిగి కొత్తగా అర్జీ పెట్టుకునే అవకాశం ప్రాసిక్యూషన్‌కు వుండకుండా పోదని న్యాయమూర్తి స్పష్టం చేశారు

కళ్లు, కాళ్లు, చేతులవలె యజమానులు, కార్మికులు కలిసి పనిచేయాలి: గవర్నర్ ఉద్బోధ

(ప్రత్యేక ప్రతినిధి)

గోదావరిఖని, ఆగస్టు 11 : సింగరేణి కాలరీస్‌వారు ఇక్కడ నిర్మించబోతున్న ఆస్పత్రి, హైస్కూల్లు భవనాలకు గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ ఓబుల రెడ్డి పరిశ్రమలు సక్రమంగా నిర్వహించబడి, దేశసంపద పెరిగి, ప్రజలు సుఖపడాలంటే యజమానులు, కార్మికులు మనిషికి రెండు కాళ్లు, చేతులు, కళ్లవలె పని చేయాలని అన్నారు. యజమానులు పనివారిని తమ బిడ్డలవలె చూచుకోవాలనీ, కార్మికులు తాము పనిచేస్తేనేనంతస్థులు తమ స్వంతమై నట్లుగా ఎంచి పనిచేయాలనీ గవర్నరు హితవు చెప్పారు. కాలరీస్ చైర్మన్ మేనేజింగు డైరెక్టరు శ్రీ బి. ఎస్. రామన్ కాలరీస్ కార్మిక యోగక్షేమాలకై చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

అంతకుముందు శ్రీ రామన్ గనులలో ఉత్పత్తి లక్ష్యాన్ని మించి పెరుగుతున్నదనీ ఇందుకు ప్రధాన కారణం కార్మికుల సహకారమేననీ అన్నారు.

ఇక్కడ కట్టబోయే ఆస్పత్రి భవనంలో సంక్రాంతికి గృహప్రవేశం జరగగలదనీ ఆశిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ రామన్ హైదరాబాదునుంచి కొందరు పత్రికా ప్రతినిధులను రప్పించి, గోదావరిఖనిలోమా ఇతరత్రానూ తమ కంపెనీ కార్మికుల సంక్షేమానికిచేస్తున్న సౌకర్యాలను వివరించారు.

గవర్నరు, పత్రికా ప్రతినిధులు గనిలోకి వెళ్లి పని జరిగేతీరును పరిశీలించారు.

కుజగ్రహంలో ప్రాణికోటి ఉన్నదీ, లేనిదీ తెలిపే ప్రాజెక్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కుజగ్రహంలో ప్రాణికోటి వున్నదా లేదా అని మానవుడు వేలాది సంవత్సరాలనుండి సాగిస్తున్న అన్వేషణ ఈ నాటితో పరాకాష్ఠనందుకుంటున్నది, ఈ రోజు అమెరికా ప్రయోగశాలగా వుపయోగపడే వ్యోమనౌక నొకదానిని ప్రయోగిస్తున్నది. ఈ వ్యోమనౌక వచ్చే వేసవిలో కుజగ్రహంమీద దిగుతుంది.

ఈ ప్రాజెక్టుపేరు 'వైకింగ్' ప్రాజెక్టు. కుజగ్రహంలో ఇప్పుడు ప్రాణికోటివున్నదా, అసలు ఎన్నడైనా వున్నదా అనే విషయాలను తెలుసుకోవడానికిగాను ముఖ్యంగా ఈ ప్రాజెక్టు ఉద్దేశింపబడింది. కుజగ్రహం చాలా చల్లగా, నిడిగా వుండే గ్రహం. అక్కడ వాతావరణం చాలా పల్చగా వుంటుంది. అందువల్ల అక్కడ ప్రమాదకరమైన సూర్యుని అల్ట్రా వైలెట్ కిరణాలనుండి రక్షణ వుండదు.

ఈ గ్రహంలో బాగా పరిణతి చెందిన రకాల ప్రాణులేవీ వుండవని శాస్త్రజ్ఞులు ఖచ్చితంగా భావిస్తున్నప్పటికీ ఈ గ్రహంలో కాని దాని ఉపరితలం క్రింద కాని ప్రాథమిక రకాలకు చెందిన అనేక ప్రాణులు వుండవచ్చునని పలువురు భావిస్తున్నారు.

కరీంనగర్‌కు రైలుమార్గం: గవర్నర్ హామీ

కరీంనగర్, ఆగస్టు 11 : జిల్లా ముఖ్య పట్టణమైన కరీంనగర్‌కు త్వరలోనే రైలు మార్గం ఏర్పడగలదనే ఆశాభావాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి వ్యక్తం చేశారు.

ప్రతి జిల్లా కేంద్రంకు రైలుమార్గం తప్పనిసరిగా పడుతుంటిని- కరీంనగర్ జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గవర్నర్ హామీ యిచ్చారు.

ఆహారధాన్యాల ఎగుమతికి, తదితర ముఖ్యమైన రవాణాలకు ఈ రైలుమార్గం అత్యవసరం అని దక్షిణమధ్య రైల్వే గుర్తించిందని, ప్రతి జిల్లా కేంద్రాన్ని రైలుమార్గంతో కలపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ ఆయన వివరించారు.

నెమరుబడిన బిల్లులలో కరీంనగర్ ఒకటి. సోయంపేడు ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఈ జిల్లా సర్వతోముఖమైన అభివృద్ధి సాధించడానికి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రాల ప్రణాళిక దేశంలో దారిద్ర నిర్మూలనకు ఎంతో సాయం చేస్తుందని, ఈ ప్రణాళికను అమలు పరచడంలో సంజీవయ్యరాజ సంస్థలు ముఖ్యమైన పాత్ర వహించాలని వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ వి. శ్రీనివాసరావు స్వాగతం చెప్పారు. వైస్‌చైర్మన్ శ్రీ వి. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

మహబూబ్‌నగర్, ఆగస్టు 11: మహబూబ్‌నగర్‌లో డా. జకీర్‌హుస్సేన్ మెమోరియల్ స్థంగా నిర్మితమ సభకు ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి ప్రసంగించారు. శ్రీ అబ్దుల్ అజీజు వందన సమర్పణ చేశారు.

బీహారు వరదలలో రు. 10 కోట్ల ఆస్తి నష్టం

పట్నా, ఆగస్టు 11: తూర్పు చంపారన్ జిల్లాలో ప్రస్తుత వరదవల్ల పంటలకు, ఆస్తికి కలిగిన నష్టం రు. 10.2 కోట్లకు పైగా వున్నట్లు జిల్లా మేజిస్ట్రేటు శ్రీ బి. కె. సింగ్ 'మోతిహారిలో' పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. ఈ జిల్లాలోని పరిపంటలో 65 శాతం పాడైనట్లు ఆయన తెల్పారు.

భూదీ, గ్రామ పరిశ్రమలు

అవురంగాబాద్, ఆగస్టు 11 భూదీ గ్రామ పరిశ్రమల సాంద్ర అభివృద్ధి పథకాన్ని నూతన ఆర్థిక కార్యక్రమంలో చేర్చటాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అఖిల భారత భూదీ గ్రామ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ ఘన్‌శ్యామ్‌దాస్ బిర్లా వెల్లడించారు.

మహబూబాబాద్‌కు త్వరలో సూపర్‌బజార్

వరంగల్, ఆగస్టు 11 : వరంగల్ జిల్లా, మహబూబాబాద్‌లో సూపర్‌బజార్ ఏర్పాటుకు కృషి జరుగుతోంది.

ఇందుకు ముందుకు వచ్చిన వారిని యిటీవల మహబూబాబాద్ ఆర్. డి. వో. శ్రీ మహబూబాలీ సమావేశపరచారు. సూపర్‌బజార్‌కు వాటా ధనంగా కావలసిన రు. 25 వేలు యీనెల 20వ తేదీ నాటికి వసూలు చేసేందుకు, సూపర్‌బజార్‌ను రిజిస్టర్ చేసేందుకు వారు ముందుకు వచ్చారు.

డివిజనల్ కో— ఆపరేటివ్ ఆఫీసరు శ్రీ జగదీశ్వరయ్య మాట్లాడుతూ న్యాయమైన ధరలకు ముఖ్యవసర సరుకులను సామాన్య ప్రజలకు సరఫరా చేయడమే సూపర్‌బజార్‌ను ఏర్పాటు చేయడంలో ప్రధానోద్దేశమన్నారు.

మహబూబాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ రావూరి వీరయ్య మాట్లాడుతూ రు. 500 లకు వాటాలు తాము తీసుకుంటామన్నారు. వాటా ధనం సేకరించడంలో హైదరాబాదు పూర్వకంగా సహకరిస్తామని హామీ యిచ్చారు.

80ఏళ్ల వైశ్యస్త్రీని కొట్టి చంపివేసిన దుర్ఘటన

హైదరాబాదు, ఆగస్టు 11 : శ్రీకాకుళం పట్టణంలో 80 ఏళ్ల వైశ్యస్త్రీని కొట్టి చంపివేసిన దుర్ఘటన ఒకటి తెలియవచ్చింది.

ఒక బోని ప్రక్కన ఆమె శవం పడి వుంది. ఆమె నెదలో ధరించిన బంగారు గొలుసు, ముత్యాలహారం, నగడాల హారం మొత్తం రు. 7 వేల విలువచేసే 14 తులాల బంగారం పోయినట్టు తెలుస్తున్నది. మూడు జతల గాజులు, ముక్కుపుడక మాత్రం శవానికి వున్నాయి.

న్యూయార్కు కాటన్

న్యూయార్క్, ఆగస్టు 11 :—	
ఓపెనింగు	49.30
క్లోజింగు	49.45

మూడేళ్లలో బృహత్తర పారిశ్రామిక కేంద్రంగా పటాంచెర్వు అవతరణ

హైదరాబాదు, ఆగస్టు 11 : వచ్చే మూడేళ్ల కాలంలో దాదాపు 90 కోట్ల రూపాయల పెట్టుబడి గల పారిశ్రామిక సముదాయంగా ఇక్కడికి సమీపంలో వున్న పటంచెరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేయదలిచామనీ రాష్ట్ర పారిశ్రామిక ప్రాతిపదిక సౌకర్యాల సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. పి. రామారావు నేడిక్కడ ప్రకటించారు.

అక్కడే మరొక్క నేల జనాభా నివసించగల ఒక ఉప పట్టణ నిర్మాణం గురించి రాబోయే పట్టణాభివృద్ధి సంస్థ సంప్రతింపులలో ఒక సభకం కాగలదని కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ వి. పి. రామారావు నేటి సాయంత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాదుకు సమీపంలోనే వున్న జీడిమట్లలో రు. 50 లక్షలతో ఒక రసాయనిక పరిశ్రమల సముదాయాన్ని, కుషాయ్‌గూడాలో రు. 30 లక్షలతో ఒక ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల సముదాయాన్ని ఏర్పరుస్తున్నట్లు కూడా చెప్పారు. జీడిమట్లలో రడియారుగా వున్న 20 షెడ్లతో బాటు ఈ సంవత్సరాంతానికి మొత్తం 60 షెడ్లు సిద్ధం కాగలవు. కుషాయ్‌గూడాలో 50 షెడ్లు అప్పుడే తయారుగా వున్నాయి.

గుంటూరుకు కూడా ఆటోనగర్ నిర్మాణ కార్యక్రమాన్ని విస్తరింప జేస్తున్నారు. అప్పుడే అక్కడ 50 ఎకరాల స్థలాన్ని సేకరించారు.

రాజధానికి సమీపంలో హైదరాబాదు—బొంబాయి మార్గంలో కూకట్‌పల్లి వద్ద, హైదరాబాదు— బెంగుళూరు మార్గాలలోనూ, హైదరాబాద్ — విజయవాడ మార్గాలలోనూ మూడు ఆటోనగరు నిర్మించాలని తలపెట్టినట్లు కూడా శ్రీ రామారావు తెలిపారు. విజయవాడలో రు. 115 లక్షల పెట్టుబడితో ఒక ఆటోనగర్ వున్నది. విశాఖ, పరకాలల్లో ఇటువంటివి నిర్మాణంలో వున్నాయి.

బాపట్ల, తెనాలి, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు (మహబూబ్‌నగర్‌రోడ్డు), ఒంగోలు పర్యాలలో పారిశ్రామికాభివృద్ధి కోసం రమ సంస్థ చేపట్టిన ప్రాతిపదిక సౌకర్యాల పథకాలను గూర్చి ఆయన వివరిస్తూ, మహబూబ్ నగర్ జిల్లా పాలెంలో ఒక గ్రామీణ పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తున్నామనీ, నాగార్జున సాగర్‌లో నది కొట్ల రూపాయల పారిశ్రామిక కేంద్రం నిర్మాణంలో వున్నదనీ చెప్పారు.

ప్రాతిపదిక సౌకర్యాలలోబాటు పరిశ్రమలకు తాత్కాలికంగా ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం కూడా తాము చేపట్టామని ఆయన ప్రకటించారు.

3 ఆంధ్ర పట్నాలలో సత్వర టపా సర్వీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్‌లోని విజయవాడ, విశాఖపట్టణం, గుంటూరు పట్టణాలలో 'టపా త్వరితంగా క్లియర్' చేసే పద్ధతి—క్యు. ఎం. ఎస్—ప్రవేశపెట్టబడింది. జాతీయ స్థాయిలో ఈ సర్కిల్‌ను మరింతగా విలీనం చేయడం జరిగింది. దీని వలన రించి గుంటూరులో ఇవాళ పోస్టుచేసే ఉత్తరం రేపే దేశ రాజధాని ఢిల్లీకి చేరుతుంది.

ప్రయోగాత్మకంగా ఈ పద్ధతిని అమలు చేసి చూడగా మంచి ఫలితాలు కనుపించినందున తంతి తపాలాశాఖ వారు ఈ పద్ధతిని దేశంలోని 16 పోస్టల్ సర్కిల్స్‌లోగల అన్ని ప్రధానమయిన పట్టణాలకు క్రమంగా వర్తింపజేయాలని నిశ్చయించారు

దీని వలనరించి ఆయాపట్టణాలను మొదట రాష్ట్ర రాజధానులతో కలుపుతారు. ఆ పిదప జాతీయస్థాయిలో క్యు. ఎం. ఎస్. తో విలీనంచేస్తారు. అవిధంగా ఢిల్లీకి రాష్ట్రాల రాజధాని నగరాలకువరాసరి తక్షణ సంబంధం ఏర్పడుతుంది. ఈ విషయంలో తగు ప్రారంభ చర్యలు తీసుకోవలసిందిగా ఈ సర్కిల్స్‌యొక్క పి. ఎం. జి.లకు ఆదేశాలు ఇవ్వబడినవి.

మధ్యప్రదేశ్ సర్కిల్‌లో 19 పట్టణాలు ఈ విధంగా భోపాల్‌తో కలుపబడినవి. ఈనెల 1 వ తేదీన జాతీయస్థాయిలో క్యు. ఎం. ఎస్. ప్రవేశపెట్టబడింది. ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. ఉదా: విశాఖపట్టణంలో పోస్టుచేసిన ఉత్తరం మరునాడే ఢిల్లీ చేరుకుంది.

పానాజీ, అగర్తలాలలో పోస్టు చేసిన ఉత్తరాలుకూడా మరునాడే ఢిల్లీ చేరాయి.

పెన్సిలిన్ ఫాక్టరీ కార్మికుల సస్పెన్షన్

పూనా, ఆగస్టు 11: హిందూస్తాన్ యాంటి బయొటిక్స్‌లో పని చేస్తున్న పలువురు కార్మికులు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నందున వారిని సస్పెండు చేసినట్లు కర్మాగారం యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

హైదరాబాద్ పాతబస్తీలో లక్ష రూపాయల నగల చోరీ

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 11: హైదరాబాదు పాతబస్తీలోని వో నగలదుకాణంలో పెద్ద చోరీ జరిగింది. దాదాపు లక్ష రూపాయల పైచిలుకు నగలను ఎవరో ఎత్తుకుపోయారు.

ఈ నగల దుకాణం సొంతదారులు నిన్న ఆదివారం గనుక దుకాణం తెరవలేదు. ఇవాళ తెరువగానే చోరీ జరిగిన సంగతి వారికి తెలిసింది. ఈ దుకాణం చార్‌కాన్‌లో వుంది.

ఈ చోరీ జరిగిన సంగతి తెలియగానే నగరపోలీసు నేర పరిశోధక విభాగం అధికారులు, డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. డి. భూపాల్ దొంగతనం జరిగిన ప్రాంతానికి వెళ్లిచూశారు.

ఈ దుకాణం షట్టర్‌ను దొంగలు బలవంతంగా తెరిచారని, సగం తెరిచి, ఆ సందులోంచి లోపలికి దూరి నగలను కాజేశారని పోలీసులు చెప్పారు.

సా కేసులో పెట్టిన బంగారుగొలుసులు, ఉంగరాలు, మొదలైన ఆభరణాలను దొంగలు అపహరించారు.

ఈ దొంగతనాలను చేసినది ఒక్క వ్యక్తి కాదని, ముగ్గురు, నలుగురు మనుషులు కలిసి ఈ పని చేసి వుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బగల్‌పూర్ ముఠావాళ్ళే ఈ దొంగతనం చేసివుండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.

ఈ చోరీలో దొంగలు అనుసరించిన పద్ధతి నగరంలో పోయిన సంవత్సరం జరిగిన చోరీలో బగల్‌పూరు ముఠా అనుసరించిన పద్ధతిలాగేవున్నదని పోలీసులు చెప్పారు.

సికింద్రాబాదు నగర నేర విభాగం అధికారులు భారీఎత్తున నేర పరిశోధనం చేస్తున్నారు.

ఔట్‌డోర్ షూటింగ్ పరికరాల కొనుగోలు: ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: సినిమా ఆవుట్‌డోర్ షూటింగ్‌కు సరిపడేటి అధునాతనమైన పరికరాలనూ నిర్మాతలకు అద్దెకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఈ విధంగా చేస్తోందని ఆయన చెప్పారు.

సినీ హీరోల్ సత్రిక ఆఫీసు భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రభుత్వరంగంలో సినీ స్టుడియోను నెలకొల్పడం సాధ్యమని తాము భావించడం లేదని, స్టుడియో నిర్మాణానికి ఆసక్తి ఇబ్బందులు వస్తాయనీ ఆయన చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనను తాము పూర్తిగా త్రోసిపుచ్చడంలేదనీ, దీనిగురించి ఆలోచించగలమనీ పేర్కొన్నారు.

సారథీ స్టుడియో తరలి వెళ్లడానికి గాను ప్రభుత్వం ప్రయత్నించగలదనీ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు. అయితే సినీ పరిశ్రమ అభివృద్ధి సంబంధ రూపొందించవలసిందిగా కోరారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ సారథీస్టుడియో మూతబడటం తమ కెంతో బాధను కలిగిస్తోందని, 10—12 సంవత్సరాలుగా ఈ స్టుడియోతో తమకు సంబంధం వున్నదని చెప్పారు. అయితే ఒకందుకు తాము సారథీ స్టుడియోను రుణకడి వుంటామని ఆ స్టుడియో మూసినందువల్లనే తాము హైదరాబాద్‌లో స్టుడియో నిర్మాణం తలపెట్టామని ఆయన చెప్పారు. తాను, శ్రీ ఎన్. టి. రామ

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. శ్రావణబహుళ షష్ఠి, 1975 ఆగస్టు 12 మంగళవారం అర్ధ రాత్రి గ. 10—19 తర్వాత గ. 8—19 తిరిగి సూర్యోదయం 6—53కు సూర్యాస్తమయం గ. 1—40కు 3—12కు. 1975 ఆగస్టు 13 బుధవారం. శుద్ధ సప్తమి గ. 8—33 స్వాతి సా. 7—16 సూర్యోదయం గ. 12—46 గ 2—20కు.

ఆంధ్రపత్రిక

ఒరులే యని యొరలించిన
నరవర యాశ్రీయను తన మనంబునకును దా
వారులకు నని సేయుకనిరే
వరాయణము నరసు ధర్మపతివులకెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస నం. శ్రావణ శుద్ధ సప్తమి
మంగళవారం.

తిరుమల తిరుపతి బస్సు సర్వీసు

తిరుమల తిరుపతి దేవస్థానం బస్సు సర్వీసును రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థవారు స్వాధీనం చేసుకువి నిర్వహించడం మంచివనేనని అనవచ్చు. తిరుమల తిరుపతి దేవస్థానంవారు మొదటి ఘాట్‌రోడ్ వేసినది లగాయతూగత30ఏండ్లుగా యీ సర్వీసును నిర్వహిస్తున్నా, అది అంత సమర్థంగా నిర్వహించ లేకపోతున్నారని, యాత్రికుల యిబ్బందులు క్రమేపీ ఎక్కువవుతూనే వున్నవని ఒకఫిర్యాదు వున్నది. దేవస్థానం పాలకవర్గం నిర్వహించవలసిన బాధ్యతలు నానాటికీ పెరుగుతూ వుండటం, దానికితోడు బస్సు కార్మికులలో వివాదాలుకూడా ఎక్కువ అవుతూ వుండటం యీ సర్వీసును సక్రమంగా నిర్వహించలేక పోవడానికి కారణమై వుంటుందని అనుకోవచ్చు. తిరుపతి తిరుమల మధ్యనే గాకుండా, తిరుపతినుంచి యితరత్రా కొన్ని ముఖ్యపట్టణాలకు మధ్యనుకూడాదాదాపు 150 బస్సులను సక్రమంగా నడపాలన్నా, దాదాపు నెయ్యమండిగల బస్సు సిబ్బందితో ఏ సమస్యలు లేకుండా నిభాయించుకు రావాలన్నా ఏమంత తేలికయిన విషయం కాదు. ఈ సర్వీసు నుంచి రోడ్డు రవాణా సంస్థకు అప్పగించడానికి ఎదురు కొంత అప్పగికూడా యివ్వడానికి సిద్ధపడిందంటే, దేవస్థానానికి యీ సర్వీసు నిర్వహణ వింత భారంగా వున్నదీ అర్థమవుతోంది. ఇప్పుడా భారం తీరింది. దేవస్థాన పాలకవర్గం యిక దేవస్థానం అభివృద్ధిపైనా, యాత్రికుల సంక్షేమంపైనా ఎక్కువగా దృష్టి కేంద్రీకరించగల వీలేర్పడింది. బస్సుల సిబ్బంది యీ సర్వీసును జాతీయంచేయడానికి మొదట్లో కొంత వ్యతిరేకత చూపారుకాని యిప్పుడున్న సిబ్బందిని ఎవరినీ తొలగించకుండా వారి జీత భత్యాలను మార్చక యథాస్థితి కొనసాగిస్తామని పోమీ యిచ్చినందున, ఉత్తరోత్తరా ప్రమోషన్ అవకాశాలు కూడా వున్నందున, వారు యీ కొత్త ఏర్పాటుకు ఆక్షేపణ చెప్పాల్సిన పని వుండదు.

రోడ్డు రవాణా సంస్థవారు దేవస్థానానికి, బస్సుల సిబ్బందికి తృప్తి కలిగించే విధంగా యీ కొత్త ఏర్పాటు చేపట్టడం వరకూ బాగానే వుంది. ఇక జరగవలసినది యాత్రికుల యిబ్బందులను తొలగించి వారి ప్రయాణ సౌకర్యాలను పెంపొందించడం. ఇప్పుడు దిగువ తిరుపతిలోగాని, కొండపైగాని, యాత్రికులు ముఖ్యంగా రద్దీ రోజులలో మెట్ల పొడవున క్యూలలో గంటల తరబడి పడిగాపులు పడిఉండటం తెలిసిందే. ఇకముందు ఏ యాత్రికుడూ అర గంటకన్నా ఎక్కువ 'క్యూ'లో వుండవలసిన అవసరం లేకుండా చేస్తామని, సరాసరి టికెట్లు, రిటర్న్ టికెట్‌ల సంగతి ఆలోచిస్తామని, అంతేగాక తమ బస్సులలో వచ్చే యాత్రికులకు దైవదర్శనం, వసతి మొదలైన ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తామని ఆర్. టి. సి. డిప్యూటిజనరల్ మేనేజరు శ్రీఅనంత పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. నిజంగా యీ సౌకర్యాలన్నీ కల్పించగలిగితే, తిరుపతి ప్రయాణం సుఖమయమై, యీ సర్వీసును చేపట్టినందుకు ఆర్. టి. సి. యాత్రికుల కృతజ్ఞతకు పాత్రమవుతుంది.

ప్రస్తుత పరిస్థితిని త్వరలోనే అధిగమించగలం: రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ప్రజలు ఎలాంటి కష్టాలు, బాధాకరమయిన సంఘటనలు ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ తప్పక వాటిని అధిగమించగలమని, చివరకు 'చెడు'పై 'మంచి'కి విజయం తథ్యమని గ్రహించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ కోరారు.

ఆత్యవసర పరిస్థితిపై ఎం. ఎఫ్. హుసేన్ రచించిన చిత్రాల ప్రదర్శన ప్రారంభోత్సవ సభ కధ్యక్షత వహిస్తూ కొన్ని పరిస్థితులు మూలంగా ఈనాడు ప్రజలు ఒక విధమయిన పరిణామ దశలో వుండవలసి వచ్చిందని, అయినా ఇది తాత్కాలికమయినదేనన్నదంలో తమ కెట్టి సందేహమూ లేదని, స్వల్పకాలలోనే దీనిని అధిగమించగలమని చెప్పారు. ఇంకా ఇలా అన్నారు.

"కళాకారులు, మేధావులు తమ చుట్టూ ఏమి జరుగుతున్నదీ గమనించాలి. వాటిని ప్రజలకు సరిగా బోధపరచాలి. కష్టాలు, చిక్కులు అధిగమించడంలో వారికి అవిడంగా సహాయపడాలి."

"ఈనాడు మనం అజ్ఞానం, వ్యాధులు, దారిద్ర్యం పీటిపై పోరాటం సాగిస్తున్నాం. ఈ మూడు దుర్లక్షణాలు మూలంగా మేధావులు తమ ప్రతిభాసంపత్తిని చాటలేక పోతున్నారు. కళాకారులు, మేధావులు త్యాగం, కఠిన శ్రమ, క్రమశిక్షణ ద్వారా తమలక్ష్యాన్ని సాధించవచ్చునని ప్రజలకు చూపగలగాలి."

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా ప్రదర్శనకు ప్రారంభం చేస్తూ హుస్సేన్ రచించిన చిత్రాలు నేటి పరిస్థితిలో ప్రజల సహకారాలను, బాగా చిత్రిస్తున్నాయన్నారు. ఒక చిత్రం దుర్గాభవాని రూపంలో నవ భారతం ఆవిర్భవిస్తున్నదంటూ దానిని ప్రశంసించారు.

మూడు చిత్రాలను అంతకుముందు ప్రధాని శ్రీమతి గాంధీకి శ్రీ హుస్సేన్ స్వయంగా సమర్పించారు.

మరి మగ్గాల స్థాపన - అవాంతరాలు

చేనేత పారిశ్రామికులు నడుపుకొనుటకు రాష్ట్రం మొత్తమ్మీద 12,400 మర మగ్గాలకు డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఆంధ్రప్రదేశ్‌వారు అనుమతి పత్రములు పొందగియుండుట అందరికీ తెలిసిన విషయమే.

మా ఆదోని ప్రాంతములో వ్యక్తిగతముగాను, సహకార రంగములోను దాదాపు 200 మర మగ్గాలకు అనుమతి పత్రములివ్వబడినవి. అనుమతి పొందిన పారిశ్రామికులు తమ నివాస భవనములందే మరమగ్గాలు స్థాపించి, నడుపుకొనుటకు వీలుగా నిబంధనలన్నింటిపై సంతృప్తి పరచి యునిసిపాలిటీ ప్యాక్టరీ లైసెన్సు కరంటు మరియు విద్యుచ్ఛక్తి అధికారుల నుండి లైసెన్సు పొందుటలో చాలా కష్టనష్టములు ఎదుర్కొనవలసి వస్తున్నది.

చేనేత పారిశ్రామికులు తమకు కేటాయింపబడిన ఒకటి లేక రెండు మరమగ్గాలను పారిశ్రామిక వాడలలో నివాసస్థలాలుకొని, భవనములుకట్టి మగ్గాలు నడపాలంటే చాలా వ్యయ ప్రయాసల కెదుర్కొనవలసి ఉంటుంది. పోతే ఒక మరమగ్గము నడుపుటకు ఒక అశ్వశక్తి మోటారు కావాలి. రెండు మగ్గాలకు రెండు అంశంమోటార్లు అవసరము. రెండు అ. శ. మోటార్లు స్థాపించాలంటే అన్ని నిబంధనలు విధిస్తే ఎవ్వరూ మగ్గాల స్థాపనకు ముందుకు రారు.

పారుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక మరియు మహారాష్ట్రములందు మరమగ్గములు కుటీర పరిశ్రమల వలె నివాస భవనములందే స్థాపింపబడి విజయవంతముగా నిర్వహింపబడుచున్నవి.

పారుగు రాష్ట్రములందు ఉత్పత్తి అయిన వస్త్రం కొన్ని లక్షల మీటర్లు మనరాష్ట్ర ము దిగుమతి చేసుకొంటున్నది. మనమే ఉత్పత్తి సాధిస్తే, నేతవారియందు కొంతవరకు నిరుద్యోగ సమస్య తీరి పోగలదు. ఉత్పత్తి అయిన గుడ్డపై ఎక్సయిజ సుంకము, మరియు ఉత్పత్తి పెరగ లాభంపై ఆదాయపుపన్ను వసూలు కాబడి ప్రభుత్వపు బొక్కసము నుకు నిధులు సమకూరగలవు.

మరమగ్గాల పరిశ్రమ మనరాష్ట్రంలో మూడుపూవులు, ఆరుకాయలుగా వర్ధిల్లాలంటే, ఈ క్రింది చర్యలు తక్షణ కర్తవ్యంగా గుర్తించి, అమలు సరచవలసిన దిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును పత్రికా ముఖముగా విజ్ఞప్తి చేయుచున్నాము.

1. మునిసిపాలిటీవారి అనుమతి పొందవసరం లేకుండా నివాస భవనములందే మరమగ్గాలు స్థాపించుటకు మునిసిపాలిటీ చట్టమును సవరించుట.
2. మరమగ్గాలను కుటీర పరిశ్రమలుగా గుర్తించి, ఫాక్టరీ ఆక్టు నిబంధనలు దీనికి అన్వయించకుండా ఫాక్టరీ చట్టమును సవరించుట.
3. పారుగువారి అభ్యంతరములను గణనలోనికి తీసుకొనకుండా, నివాసభవనములందే వాణిజ్య అవసరాలకు గాను 4 అ. శ. వరకు విద్యుత్ మోటారు స్థాపించుటకు మునిసిపాలిటీ వారికి సరళము చేయ వలసిన అవసరం లేకుండా ఒక సాధారణ ఉత్తర్వును రాజకీయములో ప్రకటించుట.
4. పెద్ద్యుల్లు బాంకులకు మరమగ్గాల తాకట్టు నడ్డతిపై సరళమైన పద్ధతిలో వీలు కాలిక ఋణములు లభించవలయు నిర్ణయము చేయుట.
5. మరమగ్గాలు స్థాపించి నడుపులలో ఎదుర్కొనవలసిన కష్టనష్టాలకు జడిసియున్న అనుమతి పత్ర గ్రహీతలు వనిని మొదలు పెట్టాలంటే ఇంకనూ కొంత కాలము ఆలస్యము కాక తప్పదు. కాబట్టి, అనుమతి పత్ర గడువును నిర్బంధిత్తముగా 5 సం॥ల పాటు పొడిగింపు చేయుట.
6. పుట్టువారు ఉత్పత్తి చేయు స్వాదర్శ గుడ్డలో 50 శాతం మర మగ్గాలకు కేటాయించుట.
7. మరమగ్గాల కొనుగోలుపై డెవలప్‌మెంటు రిబేటు నొసంగుట.
8. మరమగ్గాల వస్త్రోత్పత్తి దారులకు గుర్తింపు కార్డుల నొసంగి తద్వారా న్యాయమైన ధరలకు స్థానిక నిల్వల్లల నుండి నూలు సరఫరా యేర్పాట్లు చేయుట.
9. ఉత్పత్తి అయిన గుడ్డ కొనుగోలు అమ్మకము నిర్వహించుటకై రాష్ట్ర మొత్తం మీద ఒక మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.

కొంగె తిమ్మాజిరావు

(వైస్ ప్రెసిడెంటు, ది ఆదోని సహకార్ లూం వీవర్సు కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఆదోని.)

నమ్మకాల బలం

'ప్రతిక రానే రమ్మని నమ్మకపోయినా వాధులాలు ఎందుకు చూసుకుంటారు?' అంటూ వో పెద్దమనిషి ప్రశ్నించాడు. 'అయ్యా, నిజ్జవా మంచి జరుగుతుందని రాశాడేమోనన్న ఆశ లప్పిలేదు. ఆ ఆత్రుతలు పోలో అర్థంలేదు.' అన్నాను. అలా అంటూనే నాకు మీ కందరికీ అంతరాంతరాలలో వో భయం పిడేస్తూ వుంటుంది. మన బలం బాగున్నా గ్రహబలంకూడా బాగుండాలే కద అన్న పిరికితనాన్ని రెచ్చకొట్టే, ఇలాంటి శీర్షికలు పత్రికల్లోంచి ఎత్తివ్యాయాలి. జనాన్ని మూఢాత్మలుగా ఉంచి నిరుత్సాహపరచే పనులు చేయరాదు. లేకపోతే ఈ శతాబ్దంలోనా, ఇంకో సతికళతాబ్దాలుదాటినా ఈ జనం యీ అజ్ఞానాంధకారంనుంచి నెలుక్కోవడం ప్రయాణం చేయరు'—అంటూ ఎదురుగా వున్నదాన్ని ఎక్కిరిస్తే అయినా వో బహిరంగసభని ఎడిగో చేసినంత ఆవేశంతో మా స్నేహితుడు అలసిపోయాడా పెద్దమనిషి. ఇంతకీ యీయనగారి గోల ఏమిటనే? అంది అప్పుడే లోపలికి వస్తూన్న వో రచయిత్రి. 'అబ్బే, ఏంలేదు. నీవే కుర్చో' అన్నాను. ఏలాలు చూసుకుంటేనే రియాక్షనరీ అయి రండే' అన్నాను.

ఇదినారోచ్చకథం

కేనాచలక్ష్మి

నిన్న యీమధ్యనారికొంగు ఆంతరంబీరన్నైన రెక్కమా యిస్తానేమోనని. 'అబ్బదం. నీవో మూర్కత్వం మమ్మాలు అంటుంటారు. నువు పిలవాయి. ఏమిటి సార్?' అంటూ ఆయన్నే సూటిగా అడిగేసింది. ఆయనగారు గొంతు సవరించుకొని మాట్లాడ్డం మొదలు పెట్టేలోగా బాగా నాకు పిట్టు కొట్టింది నువ్వు పిల్ల. 'అలా ఎదం చేత్తో ఇస్తుండేనుటే, నువు పాటలు నేర్చుకుంటోరా?' అడిగాను. 'దానికి ఏదం చెయ్యిటాలం' అన్నాడు. అప్పు అ అలవాటు మానుకుంటే' అన్నాడు. రచయిత్రి నవ్వింది—'ఇది మమ్మకం కాదా?' అంటూ. ఇది మమ్మకం కాదు. అలవాటు అన్నాను. మా ఇంట్లో కూర్చుని ఇడ్డలా మెలిలాడు 'ఇది మీమకో? మూర్కత్వం కాదా?' కోపడంఘ లేదు నాకు. 'అలాగే అండరికీను. అంది. నేనా 'పెద్దమనిషిని నొప్పించలేక పోతాడా? మూర్కుడు అయిపోతాడా? అదో అలవాటు! అంతా ఇది గుడ్డిగా నమ్ముతారు. రా. తప్పకుండా అలా జరుగుతుందని బెంగ పెట్టుకుంటారు. అలా నమ్మేవాళ్లు మూర్కులు కాని మలవాటు మూర్కత్వంకాదు. మీమంటారు?'' అంటూ నిలదీసింది.

నీ ఆదరాక్షతో నన్నిగా చెప్పేయబడి—గుడ్డి నమ్మకం వేరే గుడ్డిగా ఆరోపిస్తారేగాని రీజనబుల్‌గా ఆలోచించరు.'' అంటూ ఒక్క మాటతో కొట్టి పారేశాడు. వా రచయిత్రి ప్రాణం ఉక్కు మండిపోతోంది. 'మీరూ మీరూ సమవేత సాహిత్యంగురించి మాటాడుకుంటారు కాబోలు నే వెడతా' అంటూ లేచాడాయన. నేనూ పాడుపడాలని లేచి నిలబడ్డాను. ఆయనగారల్లో ఉడుగువేయనన్నిటి ఉరమని పిడుగులా యమ్మంది నా స్నేహితురాలు. లేచిన పెద్ద మనిషి కాస్తా మళ్లీ కూలబడి మెట్లోంచి కాళ్లు తీసి, 'కొంచెం మంచినీళ్లు' అన్నాడు. రచయిత్రి నవ్వేసూ, 'ఇది మమ్మకం కాదు. అలవాటు అన్నాను. మా ఇంట్లో కూర్చుని ఇడ్డలా మెలిలాడు 'ఇది మీమకో? మూర్కత్వం కాదా?' కోపడంఘ లేదు నాకు. 'అలాగే అండరికీను. అంది. నేనా 'పెద్దమనిషిని నొప్పించలేక పోతాడా? మూర్కుడు అయిపోతాడా? అదో అలవాటు! అంతా ఇది గుడ్డిగా నమ్ముతారు. రా. తప్పకుండా అలా జరుగుతుందని బెంగ పెట్టుకుంటారు. అలా నమ్మేవాళ్లు మూర్కులు కాని మలవాటు మూర్కత్వంకాదు. మీమంటారు?'' అంటూ నిలదీసింది.

టి ఎస్ ఎల్ సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఆగస్టు 11: ఏప్రిల్ నెలలో జరిగిన టి. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు ఈ క్రింది ప్రచురిస్తున్నాము. ఇందులో రెండేళ్ల (ఇంటిగ్రేటెడ్ స్కీము), ఒక సంవత్సరం తెలంగాణా కోర్సు పరీక్షా ఫలితాలు కూడా వున్నాయి.

పూర్తిగా పాసయినవారు

సెకండరీ గ్రేడు ఇంటిగ్రేటెడ్ స్కీము, సిలబస్ (రెండేళ్ల కోర్సు)

3 8 14 15 17 19 20 22 23 27 33 41 42 43 49 51 52 55 57 58 62 72 73 81 85 87 88 93 96 97 100 09 16 టు 19 21 22 24 25 28 31 31—ఎ 32 33 35 37 39 41 48 50 58 59 63 టు 66 70 75 76 83 85 91 99 222 23.

సెకండరీ గ్రేడ్ టీచర్, ప్రయివేటు అభ్యర్థులు (ఇంటిగ్రేటెడ్ స్కీము సిలబస్)

231 76 90 338 45 85 92 94 96 404 09 31 58 86 90 94 502 36 62 63 66 74 627 28 46 50 51 71 92 96 728 29 32 34 51 57—ఎ 58 60 70 72 76 79 83 86 88 టు 90 93 95 801 04 07 09 టు 12 16 20 టు 22 24 టు 26 29 33 37 38 41 టు 43 45 54 56 58 61 టు 64 69 72 73 74 77 80 84 87 88 94 905 08 11 12 26 32 టు 38 40 42 టు 46 53 56 58 టు 60 65 68 69 71 75 81 85 96.

1009 15 19 21 26 31 46 57 68 80 84 90 104 05 10 11 15 17 20 21 31 39 46 51 58 60 71 85 95 202 06 07 09 10 16 17 25 35 92 96 324 39 43 56 68 72 412 14 32 35—బి 50 51 54 63 64 73 77 82.

బేసిక్ ట్రయినింగ్, (1 సం. కోర్సు) తెలంగాణా :

1507 11 టు 13 19 20 31 40 44—ఎ 46 53 57 59 61 63 67 68 70 71 74 77 టు 80 82 83 83—ఎ 86 టు 99 600 టు 05 08 10 12 టు 19 21 22 24 టు 26 28 టు 36 38 టు 64 66 68 71 టు 77 81 83 85 టు 87 89 91 టు 95 97 700 టు 02 04 07 టు 14 15—ఎ 16 18 19 22 టు 29 31 33 34 36 39 40 43 45 47 టు 52 55 టు 59 62 63 69 70 టు 73 75 టు 77 79 టు 93 95 97 99 800 టు 11 13 టు 15 17 20 టు 28 31 టు 35 38 టు 40 43 టు 45 48 టు 50 52 54 టు 56 58 63 66 టు 70 74 టు 85 88 94 టు 99 900 టు 05 07 టు 16 18 టు 21 23 టు 36 38 40 42 టు 44 47 48 52 టు 58 61 62 65 టు 70 73 టు 76 78 79 టు 82 84 85 88 టు 91 93 టు 99.

2000 02 03 05 07 10 11 13 టు 15 17 టు 20 24 24—ఎ, 25 27 29 30 33 టు 37 39 టు 44 46 49 50 52 టు 56 58 టు 60 62 65 టు 68 70 73 టు 75 77 79 83 84 86 88 టు 96 98 99 100 టు 02 04 టు 06 09 టు 11 16 17 19 20 22 24 26 టు 28 30 31 33 టు 35 37 టు 40 44 48 50 53 టు 55 57 59 టు 65 67 69 టు 74 76 77 79 టు 81 84 87 89 91 95 టు 97 99 200 01 05 09 10 13 15 16 17 20 31 33 34 37 43 టు 59 61 65 66 2268 టు 70 72 73 76 77 79 84 టు 86 86—ఎ 86—ఎ 90 టు 92 95 టు 97 99 302 09 11 13 15 17 టు 34 37 39 టు 42 49 టు 51 55 63 67 68 71 76 78 టు 80 82 83 88 402 03 09 14 16 20 29 30 44 టు 49 51 53 టు 57 60 61 63 65 టు 71 74 టు 81 83 85 88 90 91 95 98 98—ఎ.

కొన్ని వివరాలను కోరుతూ ఈ క్రింది అభ్యర్థుల పరీక్షా ఫలితాలు నిలిపి వేయబడినవి.

సెకండరీ గ్రేడ్. ఇంటిగ్రేటెడ్ స్కీమ్, 10 71 92 174.

సెకండరీ గ్రేడ్ (టీచర్ ప్రయివేట్) ఇంటిగ్రేటెడ్ స్కీమ్ సెలబస్.

354—ఎ 427 472 501 509 691—ఎ 771 781 781—ఎ 817 835 871 873—ఎ 1187 98—ఎ 1214 26 28 31 37 40 41—డి 90 95 99 1391 1401 21 27—ఎ 44 52 87 99 1500.

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్. తెలంగాణా 1 సం. కోర్సు.

1508 14 21 25 టు 27 29 35 36 42 43 48—ఎ 51 58 62 65 66 75 81 737 44 53 872 73.

2024—బి 81 113 14 32 42 43 45 46 47—ఎ 48—ఎ 75 78 82 84—ఎ 84—బి 218 19 36 60 67 71 74 75 78 80 టు83 86—బి. 88 303 05 06 07 08 09—ఎ 43 44 48 53 58 69 72 81 87 89 92 97 98 400 13 25 41 42 86 89.

అక్రమ పద్ధతుల ద్వారా పరీక్ష రాశారన్న అనుమానంపై ఈ క్రింది అభ్యర్థుల పరీక్షా ఫలితాలు నిలిపి వేయబడినవి.

136 221 24 64 71 73 78 96 303 22 25 32 41 54—ఎ 74 77 896 99 913 19 20 31 54

1437 83 86 1500 1500 —సి, 2306 07 09—ఎ, 10 12 16 99 443.

అభ్యర్థుల రికార్డు పుస్తకాలు డి. ఇ. వో. లకు,ఆయా విద్యాసంస్థల అధికారులకు త్వరలో పంపిస్తారు. పాయిన వారు టి. ఎస్. ఎల్. సి. రిజిస్టరులను వారి నుంచి పొందవచ్చు. గ్రూపులు, సబ్జెక్టులలో పాసయిన వారు జిల్లా పార్వర్డింగ్ అధారిటీ నుంచి సమాచారం పొంద వచ్చును. మెమో మార్కులు, సర్టిఫికేట్లు కావలసిన వారు ప్రొసర్టిఫికేట్లకు రు. 2— మెమో మార్కులకు రు. 3—పంపించి వాటిని పొంద వచ్చును.

పార్లమెంటు సభల నిర్ణయాలు: టాస్ ప్రశంస

మాస్కో, ఆగస్టు 11: క్రిందటి వారాంతంలో ముగిసిన భారత పార్లమెంటు సమావేశాలు అభ్యుదయకరమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాలను తెచ్చిపెట్టే మార్గంలో దేశాన్ని మరికొంత ముందుకు త్రోయే అనేక ముఖ్యమైన నిర్ణయాలను తీసుకున్నట్లు రష్యా వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

సమావేశాలు అనేక రాజ్యాంగ సవరణలను ఆమోదించాయని, రాజ్యాంగంలోని కొన్ని అధికరణాలకు ఎవరిష్టమొచ్చిన అర్థం వారు చెప్పుకునే అవకాశానికి స్వస్తి చెప్పేయని, లోగడ ఇట్టి అవకాశం ఉండటంలో ప్రతీప శక్తులు ఆ అవకాశాన్ని తీసుకుని ప్రభుత్వ వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించాయని టాస్ 9 వ తేదీన వ్రాసింది.

'టాస్' పార్లమెంటు ఆమోదించిన ప్రభుత్వ నూతన ఆర్థిక కార్యక్రమాన్ని గురించి ప్రస్తావించింది. ఈ కార్యక్రమంలో భారత జనాభాలోని పేదవర్గాలకు ప్రయోజనం కలిగించే విస్తృతమైన సంస్కరణలున్నాయని 'టాస్' పేర్కొన్నది.

1975—76 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన పథకం కూడా ఆమోదింపబడిందని టాస్ తెల్పింది.

ట్రక్కు ప్రమాదంలో ఒకని మృతి : 9 మందికి గాయాలు

పూనా, ఆగస్టు 11: బొంబాయిపోతున్న ట్రక్కు ఒకటి యిక్కడికి వాయువ్యంగా వున్న దాపోలివద్ద రోడ్డు ప్రక్కనగల రెండు దుకాణాలలోకి దూసుకు పోయినప్పుడు నిద్రలో వున్న ఒక వ్యక్తి మరణించాడు. ఒక ఎద్దు చనిపోయింది.

ఆ ట్రక్కు ఒక యింటిగోడకు గుద్దుకున్న తరువాత ఆగిపోయింది. ఈ సంఘటనలో తొమ్మిదిమంది గాయ పడ్డారు.

మాడూరి సమస్య

సుంకేసుల కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా పూరికి బయట ప్రపంచానికి సంబంధం కల్పించేందుకు కనీసం రోడ్డయినా లేదు.

ఎం. గురుప్రసాద్, కేర్‌ఆఫ్ ఏ.వి.వర సద్యు సుంకేసుల, చిన్నకొమరిక (ఎస్.ఒ.) జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లా.

ధర్మాజీపేట సమస్య

మా పూరికి రోడ్డు వేసి 15 సంవత్సరాలైనా బస్సు సౌకర్యం లేదు.

గిజం రాములు, ధర్మాజీపేట పోస్టు, సిద్దిపేట తాలూకా, మెదక్ జిల్లా.

దవాఖానా కొరత

మా పూరికి దవాఖానా లేదు.

కె. సి. దామోదర రెడ్డి, రంగారెడ్డి కుమారుడు జల్లిపోస్టు, నరసంపేట తాలూకా, వరంగల్ జిల్లా.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, ఆగస్టు 11:

బంగారం తులం రూ.	635—00
వెండి 1 కిలోగ్రాం	1350—00
„ 10 గ్రాములు	14-00

బొంబాయి, కలకత్తాలలో

స్టాండర్డ్ బంగారం (రెడి) రూ	542.00
వెండి (రెడి) రూ.	1379
కలకత్తా—వెండి (రెడి) రూ.	1340

బొంబాయి నూనెగింజల మార్కెట్

బొంబాయి, ఆగస్టు 11—

బొంబాయిలో ఈ రోజు వోపెనింగు ధరలు ఇట్లా వున్నాయి :

ఆముదం గింజలు	(జార్జి)	—
„	(సెప్టెం)	183-50
అవిశ గింజలు	(జార్జి)	
„	(సెప్టెం	244—00
మిరియం	(జార్జి)	
„	(సెప్టెం)	—

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఆగస్టు 11 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ల ధరలు ఆగస్టు 12న ఇట్లా వుంటాయి: అమ్మకం రూ. 10—35. కొనుగోలు 10—05.

హోమియోపతి

హోమియోపతిలో ద్యనిధానమును తెలుగులో పొందుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెంట్రల్) 3/186, కువుంట్ రోడ్ మద్రాసు — 600002.

బిస్నీ

వారి ఎజన్సీల దివిజనుకు
ఇద్దరు టెక్నికల్ సేల్స్ రిప్రజంటేటివ్స్
కావలెను

అభ్యర్థులు అమ్మకములందు నవీనమైన మరుకు దనము లేక అమ్మకమునందు రెండు సంవత్సరముల అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగు పట్టభద్రులై ఉంటూ తెలుగునందు చక్కని నడిజ్ఞానముండవలెను. స్కూటర్ కలిగి ఉండడం ఒక అవకాశము.

వయస్సు : 30 సంవత్సరముల లోపు.

ఎన్నుకొనబడిన అభ్యర్థులకు మొదటి సంవత్సరంలో అన్నీ కలిపి నెలకు రు. 600 జీతము ఇవ్వబడును. ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసిన తరువాత వారిని కంపెనీ యొక్క రెగ్యులర్ యాజమాన్య సిబ్బంది షెడ్యూల్‌లోకి తీసుకొనబడుదురు.

ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోతో బాటు అన్ని వివరములతో ఈ పత్రికన ప్రచురించబడిన తేది నుండి 10 రోజులలోగా ఈ క్రింది చిరునామాకు దరఖాస్తులు పంపవలెను.

ది స్టేట్ మేనేజర్,
బిస్నీ లిమిటెడ్,
7, ఆర్మేనియన్ స్ట్రీట్,
మద్రాస్—600001.

లేఖలు

చరిత్రకు అందని గ్రంథాలయం

ఆర్యా, చరిత్రకు అందని గ్రంథాలయం అనే విషయంపై తమ పత్రికా రాజమార్గ లో ది 29.6.1975 మరియు 18.7.75 లలో సుప్రసిద్ధ కవిపుంగవులు శ్రీ సుమన (బహుశా తెలంగాణా వాస్తవ్యులేమో) మరియు మా సన్నిధానం వారు (సాంఘిక) సేవా పరాయణులు) విది మొదటి గ్రంథాలయం అనే మీమాంసను వెలుగుకు తెచ్చి ప్రజలపైకి విసిరితే ప్రజా నిర్ణయం ప్రకారం శ్రీ వెంగళ్రావు ప్రభుత్వంవారు, వారి సహచర విద్యామంత్రి శ్రీ మండలి కల్పి పై పేర్కొనిన యిర్వురు వివాదగ్రస్తులపైన గ్రంథాలయాల పోషణా బాధ్యతను కొంత వరకు తీసికొని వుండేవారేమో

కాని ఏది మొదలు అనే విషయంలో యిర్వురి (మొదట సుమనశ్రీగారి చెప్పుకతప్పదు— అనేది గాలికి పేలపిండి వలె కొట్టుకు పోయినది. రెండవ వారైన మా శర్మగారు మొదటిది విశాఖపట్టం స్థానికుల నామధేయములో చెప్పా తన స్వగ్రామమైన రాజమండ్రిలో అను పేరులు లేక యీనాకుతాపలతతో లై బ్రరీ వుండేదిట ఎవరో చెప్పండిని విన్నవేనున్నది నిజమైతే అదే అనగా రాజమండ్రి మొదటిది అవుతుందని వారి అంచనా.

మొదటి గ్రంథాలయం—1886 శ్రీ మంతిన ఆదినారాయణమూర్తి (ఉపాధ్యాయులు) గారిచే విశాఖపట్టణంలోని సరస్వతి గ్రంథాలయం.

రెండవది : 1889 కడప జిల్లా పులివెందుల.

మూడవది : 1890 ఒంగోలు, నాలుగవది : 1894 విజయనగరం యీ రెండు ప్రస్తుతం లేవేమో.

ఐదవది : 1895 ఉరడి (పశ్చిమ గోదావరి జిల్లా).

ఆరవది:1897 భీమవరంవద్దకుముదవల్లి, గ్రామంలోనిది ప.గో.జి).

ఏడవది : 1898 నాళం క్రిష్ణారావు గారిచే స్థాపించబడ్డ మరియు 1900 వీరేశలింగ పుస్తక బాండాగారంలో కలిపి కొని గౌతమి గ్రంథాలయం పేరు వెలుగులోనికి రాబడ్డది.

ఎనిమిది : 1901 హైదరాబాద్ కొమరాజు లక్ష్మణరావు పంతులుగారిచే.

తొమ్మిది: 1901 నూజివీడు (కృష్ణా జిల్లా).

పది : 1904 ఏలూరు (పశ్చిమగోదావరి జిల్లా).

పదకొండు: 1904 నామవుకొండ నుండి పోణీ మంతరావు పంతులు గారిచే.

ఈ ప్రకారం 1905 నాటికి నిశాలాంధ్రలో ఎక్కువగానున్న 21 గ్రంథాలయములు మాత్రమే స్థాపించబడినవి. కాన 1986 నాట్కి విశాఖపట్నం సరస్వతీ గ్రంథాలయం శత వార్షిక జయంతి జరిగే ఏర్పాట్లు శ్రీ ఆంధ్ర ప్రభుత్వం వారు స్వీకరించుటతో పాటు అన్ని గ్రంథాలయాల పట్లనూ తగినవిధంగా ఆదరణ చూపి వెలుగులోకి లేగలందులకు కోరుచున్నాను.

అడ్డేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, (రేడియో యూనియనిస్టు, లక్ష్మీ నగర్, విజయవాడ—10.

న్యాయం చేకూర్చాలి

ఆర్యా, ప్రతీ సంవత్సరమువలెనాకు ఈ ఏటి పరీక్షల 'వాల్యుయేషన్'లో చాలా మార్పువచ్చింది. ముఖ్యంగా ఇంటరు పరీక్షలను దిద్దడంలోపరీక్షాధికారులు చాల అక్రమంగా ప్రవర్తించినారు. ముందుపటికన్నా చాల కఠినముగా దిద్దినారు. పైగ 'రివాల్యుయేషన్'కూడాచేసి, విద్యార్థులను కల్లోల పరచినారు. ఇట్లా చేయుటవలన అధికార

ఎగుమతులకుప్రత్యేకసహాయసంస్థ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఎగుమతులకు తీర కాకిక పెట్టుబడులను సమకూర్చడానికి విడిగా ఒక సహాయ సంస్థను ఏర్పాటుచేసే విషయమై ఈనెలాఖరులోగా భారతప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోగలదని అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఎగుమతి—దిగుమతుల బాంకు కమిటీ సిఫార్సులు ప్రాతిపదికగా ఈ నిర్ణయం చేయబడవచ్చు. ఈ కమిటీ చెయిర్మన్ శ్రీ బి. డి. కుమార్ ఈనెల 4 వ తేదీన కమిటీ తమ నివేదికను సమర్పించింది.

ఈ కమిటీ ప్రముఖ ఎగుమతిదారులను, జాతీయం చేయబడిన బాంకులను, ఆర్థిక నిపుణులను సంప్రదించిందని అధికారవర్గాలు వెల్లడించారు. పెట్టుబడి సరుకుల ఎగుమతిలో ప్రస్తుత పద్ధతిలో లోపం వున్నదని, కనుక నిర్ణీత కాలానికి ఋణాలు ఇచ్చే వ్యవస్థ విడిగా ఏర్పాటు కావాలని ఈ కమిటీ భావించినట్లు చెప్పారు. సాధారణ ఎగుమతుల విషయంలో జాతీయం బాంకులు సాగిస్తున్న కృషి ప్రస్తుతానికి చాలునని అభిప్రాయపడింది.

లభ్యం కాగల ప్రమాణల ఇంకా ఇతర ఖర్చుల తాలూకు వివరాలను మదింపు చేసిన మీదట కమిటీ మూడు మార్గాలను ప్రభుత్వానికి సూచించింది.

ఒకటి: పారిశ్రామిక అభివృద్ధి బాంకులలోని ఎగుమతుల విభాగాన్ని పూర్తిస్థాయి డివిజన్‌గా పునర్వ్యవస్థీకరించి సమాన ప్రతిపత్తిని కల్పించడం.

రెండు: పారిశ్రామిక అభివృద్ధి బాంకును మద్దతుగా ఒక సబ్సిడియరీ ఏర్పాటుచేయడం

మూడు: విడిగా ఎగుమతి—దిగుమతుల బాంకును నెలకొల్పడం.

అధ్యక్షుడుఫోర్డ్‌భారత్ పర్యటన రద్దు

న్యూస్ వీక్ పత్రిక కథనం

న్యూయార్కు, ఆగస్టు 11: అధ్యక్షుడు ఫోర్డ్ భారత్ సందర్శన సంకల్పాన్ని విరమించుకున్నారని "న్యూస్‌వీక్" పత్రిక పేర్కొన్నది.

అమెరికా అధ్యక్షుడు యీ సంవత్సరాంతంలో చైనా పర్యటనకు సంకల్పించారు. చైనా దూరత్ర ముగింపుకున్న తరువాత భారత దేశం సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు మొదటో సంకల్పించుకున్నారు. అయితే ఇప్పుడు ఈ భారత పర్యటనను ఆయన విరమించుకున్నారని, న్యూస్‌వీక్ పత్రికత్రాసింది. చైనాయాసం దర్శంలో అధ్యక్షుడు ఫోర్డ్ ఆగటానికి సంకల్పిస్తున్న ఫిలిప్పీన్స్, ఇండోనీషియా, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లాంటి ఇతర మజిలీలను గురించి వైట్‌హౌస్ సిబ్బంది యిప్పుడు పరిశీలన జరుపు తున్నారు.

శ్రీ ఫోర్డ్, పెకింగ్ సందర్శనకు చైనీయులు ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారని న్యూస్‌వీక్ పత్రిక తెలిపింది. తాయ్‌వాన్ విషయంలో దౌత్య సంబంధమున్న రాయితీలు ఏవీలేకుండానే శ్రీ ఫోర్డ్ పెకింగ్ పర్యటనవట్ల చైనా ఆసక్తి ప్రదర్శిస్తున్నదని యీ పత్రిక సూచించింది.

బస్సు నదిలోపడి ఇద్దరు బాలికల మృతి

రాజ్‌కోట, ఆగస్టు 11: జామ్‌నగర్‌జిల్లా లాల్‌పూర్ సమీపంలో వరదలతో పరవళ్లు తొక్కుతున్న రందర్డా నదిలో ప్రభుత్వరోడ్డు రవాణాబస్సు ఒకటి పడిపోయినప్పుడు అందులో వున్న ప్రయాణికులలో యిద్దరు బాలికలు మునిగిపోయారని నేడు యిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

ఇతర ప్రయాణికులు మాత్రం రక్షించబడ్డారు. ఆ బస్సు జోడ్‌పూర్‌నుంచి జామ్‌నగర్ పోతూవుండగా యీ ప్రమాదం సంభవించింది.

గుజరాత్‌లోని దుర్భిక్షప్రాంతమైన సౌరాష్ట్రప్రాంతంలో నిన్న కుంభవర్షం కురిసింది. లాల్‌పూర్ ఆరుగంటల్లో 15 సెంటీమీటర్ల వర్షం పడ్డది.

ఇండోర్: ఆగస్టు 11: బొంబాయి - ఇండోర్ జాతీయ రహదారిలో యిక్కడికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలోవున్న ఒక కాలువద్ద 772 టూటాలను ఇండోర్ పోలీసులు స్వాధీనం చేసుకొనారు.

విధి నిర్వహణలో అపోలో వ్యోమగాముల వైఫల్యం

వాషింగ్టన్, ఆగస్టు 10: అపోలో వ్యోమగాములు ముగురు తమ వ్యోమనౌక మందిరంనుంచి 'టాక్సిక్‌గ్యాస్'ను వెలువకు సంపడానికి వీలుగా స్విచ్‌లను సవి చేయుంచకుండా వున్నందుకు విమర్శకు గురయినారు. ఈ 'గ్యాస్'వలన వారి ఆరోగ్యపరిస్థితులలో స్వల్పమయిన వాపు కనుపించింది. దాని మూలంగా వారు బదులాజలపాటు ఆసుపత్రిలో వుండవలసినది.

విలేకరులతో మాటాడుతూ వ్యోమగామి శ్రీ డాన్ బ్రాండ్ 'గ్యాస్'ను బయటకు సంపే నిర్మాణం చేయవలసిన బాధ్యతను తాము నిర్వర్తించలేక పోయామని అంగీకరించారు, పిల్ట్ కమాండర్ శ్రీ స్టాఫర్డ్ కల్పించుకుంటూ అన్ని స్విచ్‌లు, సాధనాలు సక్రమంగా పని చేసేట్లు చూడవలసిన బాధ్యత ముగ్గురిపైనా కలదని చెప్పారు.

ఈ గోస్టీ అనంతరం స్టాఫర్డ్, బ్రాండ్, డిన్నాల్డ్ ముగ్గురికీ అద్భుతసేవా పతకాలను అమెరికా అధ్యక్షులు శ్రీ ఫోర్డ్ వైట్ హౌస్‌లో బహూకరించి సత్కారం చేశారు.

నవంబరులో స్త్రీల చిత్రకళా ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంలో మహిళా ఇండియా సంఘం రాజధానిలో నవంబరు 22 నుండి 30 వరకు మహిళలు చిత్రించిన సర్వచిత్రాలు, మహిళలు చెక్కిన శిల్పాల అంతర్జాతీయ ప్రదర్శనం జరుపుతుంది. భారత్‌లో ఇటువంటి ప్రదర్శనం జరగడం ఇదే మొదటిసారి.

ఈ ప్రదర్శనానికి ఏర్పాటుచేయబడిన అంశం 'మహిళలు.'

సంఘ స్థాపకురాలు, అధ్యక్షురాలు, చిత్రకారిణి అయిన రాష్ట్రపతి సతి బీగం అఖిదా అహ్మద్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతదేశం కాకుండా మరో నలభై దేశాల చిత్రకారిణులు ఈ ప్రదర్శనంలో పాల్గొంటారని చెప్పారు. భారత సర్వ చిత్రాలు, శిల్పాలలో ఒకదానికి, ఇదే సర్వ చిత్రాలు, శిల్పాలలో ఒకదానికి మొత్తం రెండు రాష్ట్రపతి పతకాలను బహూకరిస్తారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవాలలో భాగంగా పలు చోట్ల చేయడానికి సంఘం కార్యాలయాల్లో చదివే బాలికలకు ఇంగ్లీషు, హిందీ, ఉర్దూలలో వ్యాసరచన పోటీని నిర్వహించాలనుకుంటున్నది. 'ఉద్యోగినులు—గృహం' అనే అంశంపై ఈ వ్యాసాలు వ్రాయాలి. ఈ మూడు భాషలలో ఉత్తమ వ్యాసాలకు తలా రు. 1001 చొప్పున బహుమతు లిస్తారు. పురుష స్త్రీల సమానత్వపై ఇస్మత్ ముగ్దాయ్ రచించినఉర్దూ నాటిక అక్టోబరులో ప్రదర్శింపబడుతుంది.

టి. టి. డి. బస్సు సిబ్బంది తగ్గింపు ఉండదు: శ్రీ అనంతా హామీ

తిరుపతి, ఆగస్టు 11: తిరుమల దేవస్థానం బస్సు సర్వీసులను రోడ్డు రవాణా సంస్థ తీసుకున్న ఫలితంగా దేవస్థానంసిబ్బందిలో ఏ విధమైన రిట్రెంచ్‌మెంట్ వుండదని ఆర్. టి. సి. డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ వి. అనంత హామీ యిచ్చారు.

నిన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, యాత్రికులకు మంచి ప్రయాణ సౌకర్యాలు కలించేందుకు ఆర్. టి. సి. చాలా పథకాలను ప్రవేశపెట్టదలచిందని ఆయన చెప్పారు.

"ప్యాకేజ్ ట్రావెల్ సర్వీస్"ను ప్రవేశపెట్టదలచామని, కాలేజీల రిజర్వేషన్, దేవాలయంలో స్వామి దర్శనంతో సహా అన్ని వసతులు యీ 'సర్వీస్' క్రింద చేయబడుతవని శ్రీ అనంత వివరించారు.

ఈ సౌకర్యాల విషయంలో అన్నివిధాలా సహకరిస్తామని దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఆర్. టి. సి. కి హామీ యిచ్చారు.

తిరుమలకు అన్ని కేంద్రాల నుండి టిక్కెట్లు యిస్తారు. బస్సు స్టాండ్ నడ్డ ఏ యాత్రీ కూడా 15 నిముషాలకంటే ఎక్కువ నిల్చోవనవసరం లేకుండా ఏర్పాట్లు చేయబడుతవి.

భారత్ చమురు పరిశ్రమ అభివృద్ధి సమస్యలు త్వరలో మాస్కోలో ఉన్నతస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: భారత చమురు పరిశ్రమ అభివృద్ధి సమస్యలను గురించి భారత్, సోవియట్ యూనియన్ల మధ్య మాస్కోలో త్వరలో వున్నతస్థాయిలో చర్చలు జరుగుతాయని పెట్రోలియమ్, రసాయనిక ద్రవ్యాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా 'సోవియట్ లాండ్' పత్రిక ప్రతినిధితో జరిపిన గోష్ఠిలో వెల్లడించారు.

సోవియట్ చమురు వ్యవహారాల మంత్రి శ్రీ వి. డి. షెషిన్ ఆహ్వానంపై శ్రీ మాలవియా త్వరలో మాస్కో వెడతారని భావించబడుతున్నది.

మంత్రుల మధ్య చర్చలకు సన్నాహాలు చేయవానికి, ఒడంబడిక ముసాయిదా తయారు చేయటానికి చమురు వ్యవహారాల నిపుణులతో గూడిన భారత్ ప్రతినిధివర్గం ఒకటి మందుగానే మాస్కోకు బయలుదేరుతారు.

భారత్—సోవియట్ యూనియన్ల మధ్య కొత్త మార్గాలలో సహకారాన్ని వ్యవస్థీకరించే కోవటంలో చమురు, సహజ ఇంధన వాయువుల సంఘం యిప్పుడు నిర్వహిస్తున్న చర్యల సామర్థ్యాన్ని మరింతగా ఎట్లా పెరుగుపరుచుకోవాలనే విషయాన్ని గురించి శ్రీ మాలవియా, మాస్కోలో ప్రధానంగా చర్చ జరుపుతారని భావించబడుతున్నది.

మంగోలియన్ సంతతి వృద్ధికి చైనా ప్రోత్సాహం

హ్యూహెహాట్, ఇన్నర్ మంగోలియా, ఆగస్టు 11: ఈ ప్రాంతంలోని మంగోలియన్ జనాభివృద్ధి కావడానికి సహాయంగా కుటుంబ నియంత్రణకు సంబంధించిన తన కఠిన నిబంధనలను చైనా పాక్షికంగా సడలించింది.

హాన్ చైనీయులకు ఇద్దరికన్నా ఎక్కువ సంతానం వుండడానికి వీల్లేదు. కాని మంగోలియన్లు, తదితర అల్ప సంఖ్యాక వర్గాలకు ఎక్కువమంది పిల్లలను కనడానికి ప్రోత్సాహం లభిస్తుంది.

వారి సంతాన నిరోధక సాధనాలను వాడవద్దని చెబుతారు. వారికి అదనపు జీవన భత్యాల నిచ్చి ఎక్కువమంది పిల్లలను కనడానికి ప్రోత్సాహం ఇస్తారు.

సభాపతి ఆరోగ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: శాసన సభాపతి శ్రీ రేబాల దశరథరామరెడ్డి ఉస్మానియా ఆసుపత్రిలో కోలుకుంటున్నారు.

మానసికమయిన అలసటతో పెందలో రక్తస్రావం మందగించినందువలన ఆయన చికిత్స నిమిత్తం నిన్న ఆసుపత్రిలో చేర్చబడ్డారు. డా. వీరరాఘవరెడ్డి ఆయనకు చికిత్స చేస్తున్నారు.

శ్రీ దశరథరామరెడ్డిని నేడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మంత్రులు కె. రాజమల్లు, వి. పురుషోత్తమ రెడ్డి ప్రభృతులు ఆసుపత్రిలో చూచి పరామర్శించి వచ్చారు.

శ్రీ దశరథరామరెడ్డి కులాసాగానే వున్నారని, విశ్రాంతికోసం మరొక రెండు రోజులు ఆసుపత్రిలో వుంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యస్. రామచంద్రరావు తెలియజేశారు.

యుద్ధపరిస్థితి అంతం చేయడానికి సాదత్ షరతు

కైరో, ఆగస్టు 11: ఆక్రమిత అరబ్ ప్రాంతాల నుంచి ఉపసంహరించుకుపేక్షలో ఇస్రాయిల్‌తో 'యుద్ధపరిస్థితి' అంతం చేయడానికి తాము సిద్ధమేనని ఈజిప్టు అధ్యక్షులు శ్రీ అన్వర్ సాదత్ నిన్న అమెరికా కాంగ్రెసు ప్రతినిధివర సభ్యులతో అన్నారు. ఏమయినా యుద్ధమయిన శాంతిని అమాంతం సాధించలేమని చెప్పారు.

అరబ్—ఇస్రాయిలీ వైరం మూలంగా గత 27 ఏండ్లలోనూ ఈజిప్టు ఆర్థిక వ్యవస్థ పునాదులు దెబ్బతింటూ వచ్చాయని, కనుక ఈనాడు ఈజిప్టుకు శాంతి ఎంతో అవసరమని విశదం చేశారు.

అమెరికాతో సంబంధాలు బాగున్నవని తమ హృదయం వెల్లడిస్తూ అమెరికా ఆయుధాల కోరే లోతు రావచ్చునని సూచించారు.

మధ్యధరా సముద్ర తీరంలో గల పేసన విశ్రాంతి కేంద్రంవద్ద శనివారంనాడు ఈ గోష్ఠి జరిగింది. ప్రతినిధివర్గంలో 11 మంది సభ్యులున్నారు. శ్రీ సాదత్ ప్రకటనలను మధ్యప్రాచ్య వార్తాసంస్థ విడుదల చేసింది.

శ్రీ సాదత్ ఇంకా ఇలా అన్నారు: "ఇస్రాయిల్ ఈనాడు శాంతి, దురాక్రమణ అనే రెండు పదతులలో ఏదో ఒకటి తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. శాంతినే పరిస్తే నేనూ జెనీవాకు వెడతాం. కాని వారి షరతుల ప్రాతిపదికపై గాదు."

"అమెరికా ప్రయోజనాలలో సూరింట 99 వంతులు అరబ్‌ల చేరులో వున్నాయి, ఇస్రాయిల్‌గాదు. అయినా కూడా ఇస్రాయిల్‌ను వదలుకోమనిగాని వారితో ప్రత్యేక సంబంధం త్రెంచుకోమనిగాని నేను చెప్పడం లేదు. శాంతి మార్గం వరించమని వారికి చెప్పాలనే నేను అమెరికాను అర్థిస్తున్నాను."

"ఈజిప్టు ఆధీనంలోగల ఆయుధాలలో 95 శాతం సోవియట్ యూనియన్‌లో తయారయినవే. అయినా ప్రస్తుతం నేను పశ్చిమ దేశాలతో ఆయుధాల కొనుగోలు సాగిస్తున్నాను."

"అమెరికా ఆయుధ సరఫరాను ఇస్రాయిల్‌కు కొనసాగిస్తూ వుండే పక్షంలో అమెరికా శాంతి ప్రయత్నాలకు భంగం కలుగవచ్చు. పైగా ఇస్రాయిల్ తన అహంభావాన్ని అలాగే ప్రదర్శిస్తూ వుంటుంది."

ఈజిప్టు ప్రతిపాదనలపట్ల ఇజ్రాయిల్ వైఖరి: కిసింజర్‌కు వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 10: కైరోలో తాత్కాలిక సమాధాన ప్రయత్నాలకు ఈజిప్టు తన ప్రతిపాదనలను ఇస్రాయిల్ వైఖరి ఏమిటో అమెరికా విదేశ మంత్రి శ్రీ హెన్రీ కిసింజర్ తెలుసుకున్నారు. ఇస్రాయిల్ రాయబారి శ్రీ సంతాడినిస్ నిన్న వైట్‌హౌస్‌లో శ్రీ కిసింజర్‌తో 105 ని. సేపు మాట్లాడినప్పుడు ఇస్రాయిల్ సమాధానాన్ని అందజేశారు.

అనంతరం శ్రీ డినిట్ విలేకరులతో మాట్లాడుతూ, కైరోలోని అమెరికా రాయబారి శ్రీ హెర్మన్ ఇల్ట్స్ ఇస్రాయిల్ వైఖరిని ఈజిప్టుకు వచ్చే వారంలో తెలియజేస్తారని చెప్పారు.

శ్రీ కిసింజర్‌తో తమ చర్చలు గురించి వర్ణించడానికి శ్రీ డినిట్ నిరాకరించారు. సరిపడ్డార సాధనలో అభివృద్ధి ఏమయినా కనుపిస్తున్నదీ తెలుసుకోవడానికి కూడా అంగీకరించలేదు. అయితే రెండు ఇస్రాయిలీ అధికార బృందాలు వచ్చేవారంలో వాషింగ్టన్ సందర్శిస్తాయని, పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేస్తాయని, దానితో పాటే ఇస్రాయిల్‌కు అమెరికా ఆర్థిక, సైనిక సహాయం గురించి కూడా చర్చిస్తాయని వెల్లడించారు.

శిలాఫలకం కథ

అనంతపురం, ఆగస్టు 11: రాయదుర్గంలో ఒటీపల బయటపడిన శిలాఫలకంపై వున్నవారు వీర వనితలు కాదని వీరులని పురావస్తుశాఖ రిజిస్ట్రేషన్ ఆఫీసరు శ్రీ జి. జవహర్‌లాల్ వెల్లడించారు.

వీర నాయకుడిపై గొడుగు పట్టిన దృశ్యం ఈ శిలాఫలకంపై కనిపిస్తున్నదని, అతని జుట్టు తీరును పరిశీలించగా విజయనగర సామ్రాజ్య కాలానికి చెందినదిగా తెలియ వస్తున్నదని వివరించారు.

ది 15వ శతాబ్దికి చెందినదని, వర్ధమాన సుహా నీరుని భంగినలో నిలబడినట్టు చూసిన వారు చెప్పుకున్నారు. కాని ఈ భంగిమ కాయసర్ వరస్వాంతకు సంబంధించినదని ఆయన తెలియ పరచారు.

రాయదుర్గం, ఆగస్టు 11: కె. ఆర్. ఎస్. మిల్లు లాకవుట్‌ను యూజమాన్యం తొలగించి వేసింది. అనంతపురం కలెక్టరు కర్నూలు డిప్యూటీ కార్మిక కమీషనర్ జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించినట్టు తెలుస్తున్నది.

నగరవార్తలు

ప్రధాని 20 అంశాల కార్యక్రమానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో సమావేశమైన విద్యార్థులు అత్యవసర పరిస్థితి ప్రకటనను సమర్థించారు. ఈ సందర్భంగా త్వరలో ఒక పెద్ద ర్యాలీని ఏర్పాటుచేసి కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించాలని నిర్ణయించారు.

విద్యార్థి నాయకులు శ్రీ కె. జయరాం రెడ్డి, డి. సత్యనారాయణ, వి. రవీంద్రబాబు పి. రామచంద్రమూర్తి తదితరులు ప్రసంగించారు.

వృద్ధుల సమస్యలపై చర్చ

అశోక్‌నగర్ (హైదరాబాద్) వృద్ధుల సంరక్షణ సంఘం ఆధ్వర్యములో యీనెల 4 వ తేదీన "భారత్‌లో వృద్ధుల సమస్యలు" అన్న అంశంపై చర్చ జరిగింది. శ్రీయుతులు సి. వి. రాఘవరావు, డా. సి. ఎస్. మూర్తి, డా. పి. సత్యనారాయణ, వి. సుందరరామయ్య ఎం. ఎస్. నిష్కుల, సి. వి. శర్మ, బి. శ్రీరాములు చర్చలో పాల్గొన్నారు.

వృద్ధుల సాంఘిక, మానసిక, ఆర్థిక, సాంసారికాది సమస్యలు ప్రజలకు, సమాజానికి తెలియచేట్టు, చేయడం, ఇంట్లో, సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మానసికంగా, శారీరకంగా సర్దుకోవడం అవసరమని వృద్ధులకు సూచించడం, ఆరోగ్యమును, బలాన్ని పరిరక్షించుకోవడం, వ్యాధులు, ప్రమాదాలకు లోనుకాకుండా వుండటాన్ని గురించి వృద్ధులకు ఉపన్యాసం రూపేణా తెలియజేయడం ఆరోగ్య నియమాన్ని పరీక్షలు చేయించుకునేందుకు వారికి అస్పత్రులు ఏర్పాటు చేయడం, వృద్ధుల గురించి కొన్ని ప్రాంతాలలో సర్వే, జనాభా లెక్కల నమోదుకు ఏర్పాటు చేయడం వైద్య సహాయం చేయడానికి వారి ఇళ్లకు వెళ్లడం మొదలైన విషయం గురించి చర్చించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

నాకూ స్వతంత్రం వచ్చింది—దీపక్, అంజలి.
ముత్యాల ముగ్గు—సుదర్శన్ 70 ఎం. ఎం. అలంకార్
చీకటి వెలుగులు—వెంకటేశ్వర, రాబిట్స్
బలిపీఠం—బసంత్, చిత్రాణి
జీవనజ్యోతి—శాంతి, సెలెక్ట్.
అన్నదమ్ముల అనుబంధం— సుదర్శన్ 35 ఎం. ఎం.
బాబు—బాలాజి, అమర్,
దేవుడు చేసిన మనుషులు —ప్రభాత్, షాన్, పారడైజ్
అన్నదమ్ముల కథ—అప్సర, రీగల్
యశోదాకృష్ణ —విజయలక్ష్మి
సంసారం—శోభన
మూగమనసులు—శారద
ప్రేమ లేఖలు—సంగం
పిలాంజనేయులు—సాగర్

హిందీ

ఖుష్‌బూ—రాయల్, సుధా, ప్రకాశ్
అమానుష్—విక్రాంతి, అలంకార్
రుప్‌కే రుప్‌కే—అజంతా
కల్ కేల్‌మే—అశోక్
దిల్ దివానా—కల్పనా
రాజకుమార్—ప్యారేజ్
ఆగయే లగ్ జా—సోబుల్
ఫిదాయి—జగన్
పాకీజా—స్క్రీన్‌లైట్
దునియాకా మేలా—మనోహర్
రాంపూర్ కా లక్ష్మణ్—హీరా
మజబూర్—రవాత్‌మహల్, కేవ్‌మహల్
కువారా బాప్—కమల్
జాలీ—దిల్‌షాద్
జై సంతోషి మా—ప్రకాష్,
చోరీ మేరా కామ్—రామకృష్ణ, 35 ఎం.ఎం.
మిలి—జమ్బుల్
దో జాసూస్—రామకృష్ణ, 70 ఎం. ఎం. మజెస్టిక్
కాలుకాత్రి—లత, జాక్, సంగీత్
లోటీ కపడా అవుర్ మకాన్—సత్య
బాదల్ —సన్‌రంగ్

తమిళం:

అవన్‌దాన్ మనిదన్—శ్రీలాండ్

ఇంగ్లీషు:

ట్రినిటీ ఈజ్ స్టిల్ మైనేమ్—టివోలి
తండర్ బార్—లిబర్టీ
ఆపరేషన్ కౌంటర్ స్పై—ప్యాలస్
ఫ్రెష్ గార్డన్—క్రైస్ట్ హాల్స్

ఉదయంసినిమాలు

తెలుగు:

పసిడి మనసులు—సుదర్శన్ 70 ఎం.ఎం.
ఇద్దరు మొనగాళ్ళు—సుదర్శన్ 35 ఎం.ఎం.
అగ్గిబరాటా—వెంకటేశ్, రీగల్
గుడేబఖావలికథ—శాంతి
కభాష్ సత్యం—పారడైజ్
గుండమ్మకథ—రాజేశ్వర్
సతీ సులోచన—బాలాజి
నిజం నిరూపిస్తా—మీనా
పెద్ద కొడుకు—ప్రభాత్
లవకుశీలాలు—సాగర్
గుండెలు తీసిన మొనగాడు—కమల్, కవిత్
జడిగిన కథ—సంగం
సత్యనారాయణ సమర్పణం—కల్పనా
బందిపోటు—అప్సర
దొంగల్లో దొర—అంజలి

హిందీ:

మహాజాదా—స్క్రీన్‌లైట్
సల్వా సాల్—అశోక్
సుదేష్—విక్రాంతి, అజంత్
కోహినూర్—దీపక్
జై సంతోషి మా—దిల్‌షాద్
అంకూర్—సన్‌రంగ్
కటీపతంగ్—లత
సదా అందాజ్—జమ్బుల్
రాస్తేకా—అజంత
అప్‌మాన్—పాన్
రజనీగంధ—అజంత్
వక్త్‌కాపుకారా—పారస్

ఇంగ్లీషు

జానీయాన్ సీక్రెట్—సంగీత్
ఇన్—జి—మెస్—సలుజా

యువజన సంక్షేమ యువజన యూనియన్ మద్దతు

ఆంధ్ర ప్రదేశ్, గిరిజన సంక్షేమ విద్యార్థి యువజన యూనియన్ వారు పిఠాపురంలో సమావేశమై, ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచారు. శ్రీ చందా లింగయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఖమ్మం సమితి సిబ్బంది నిర్ణయం

అత్యవసర పరిస్థితి ప్రకటనకాలం కోసం 1 నెల రోజు అదనపు పనిచేయడానికి ఖమ్మం సమితి సిబ్బంది సమ్మతం తెలియించింది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచింది.

"నగరపాలక కార్మికులు" అన్న పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించడం గురించి ఖమ్మం జిల్లా ఎం. పి. పి. అధికారులు చర్చించారు.

అక్టోబరునుండి గిరిజన బాలురస్కూలు ప్రారంభం

ఖమ్మం, ఆగస్టు 11: కిష్టారపేట దాంపైట్ వద్ద గిరిజనులకునాలే ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూలు యీ ఏడాది అక్టోబరునుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

మన రాష్ట్రంలో యిదే మొట్టమొదటి స్కూలు. ఇలాంటి స్కూలు మరొకటి లేదు. ఈ ఏడాది జడప తరగతిలో 90 మంది గిరిజన బాలురను చేర్చుకుంటారు.

70 సీట్లు గిరిజనులకు, 10 పెయ్యోల్డ్ కులాల వారికి, 5 వెనుక బడిన తరగతుల వారికి, 5 సీట్లు యితరులకు కేటాయించబడినవి.

ఈ పాఠశాలలో చేరదలచిన పై విద్యార్థుల దరఖాస్తులు పంపుకోవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ (హైదరాబాద్) కార్యదర్శి కోరారు.

జిల్లా, జిల్లా స్థాయిలో ప్రవేశ పరీక్షలో వచ్చే మార్కులను బట్టి విద్యార్థులను ఈ పాఠశాలలో చేర్చుకుంటారు. గ. 3. వో. 5 వరకు పరీక్షలు, యితర తరగతులకు సంబంధించి 9—13 సంవత్సరాల వయస్సు కల విద్యార్థులకు ప్రాథమిక పరీక్షలు ప్రాంతంలోని స్కూల్స్ డిప్యూటీ కలెక్టర్లకు దరఖాస్తులు లేదా 14 లోపు వున్న కొడుకు, కూతురు, లేదా సమీప బంధువులు స్కూలు పేర్లతో రాయవచ్చు.

ఆటల పోటీలు

ఈ నెలాఖరు నెల్లూరులో, కీసరగుట్టలో ఆటల పోటీలు నిర్వహించడానికి, రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్‌కు జిల్లా స్థాయి బృందాలను పంపడానికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిర్ణయించింది. అక్టోబరు 3 నుండి 5 వరకు ఖమ్మంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్ జరుగుతవి.

గిరిజన సంక్షేమ యువజన యూనియన్ మద్దతు

ఆంధ్ర ప్రదేశ్, గిరిజన సంక్షేమ విద్యార్థి యువజన యూనియన్ వారు పిఠాపురంలో సమావేశమై, ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచారు. శ్రీ చందా లింగయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఖమ్మం సమితి సిబ్బంది నిర్ణయం

అత్యవసర పరిస్థితి ప్రకటనకాలం కోసం 1 నెల రోజు అదనపు పనిచేయడానికి ఖమ్మం సమితి సిబ్బంది సమ్మతం తెలియించింది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచింది.

"నగరపాలక కార్మికులు" అన్న పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించడం గురించి ఖమ్మం జిల్లా ఎం. పి. పి. అధికారులు చర్చించారు.

మదనపలి డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టులో

వాది: పి. పోబుల్‌రెడ్డి
ప్రతివాది: మహమ్మద్ షఫీ.

పై దావాలో వాది ప్రతివారి యివ్వవలసిన దావా బాకీకొరకు ప్రతివారి 11.8.75 ఉదయం 11 గంటలకు హాజరై చెప్పుకోవలయును. లేనంటే నిన్న ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఎ. బాలచం దారెడ్డి,
మదనపల్లి. వాది అడ్వకేటు

కావలెను

కె. సి. పైస్కూలు, క్రొత్తరెడ్డిపాలెము పేరిట తాలూకాలందు పని చేయుటకు ఒక టి.టి.సి., టి.డి., (ప్రైమరీ స్కూల్ టీచర్లు) కావలెను. 16.8.1975 వ తేదీ లోపు కరస్పాండెంటుకు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తుకారీ గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారిగారికి పంపవలెను. 20.8.1975 వ తేదీ సాయంత్రము 3 గంటలకు పాఠశాల వద్ద అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

నాదెండ్ల వెంకయ్యచౌదరి, కరస్పాండెంటు.
తేది 9—8—75





ఆంధ్రప్రదేశ్ నెల్లూరు మరియు మద్రాసు ప్రజల పిలుపు ననుసరించి రాక

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్య వాచస్పతిని

ఈ క్రింది కేంద్రములలో సంప్రదించండి.

విజయవాడ: ఆగస్టు—12. వెల్‌కం హోటల్, సుమిత బిల్డింగ్, గాంధినగర్, ఫోన్: 73286. ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4 నుండి సా. 7.30 వరకు.
తెనాలి: ఆగస్టు—13. రత్నం లాడ్జింగ్. గాంధి చౌక్‌వద్ద. ఫోన్: 286. ఉ. 7.30 నుండి సా. 6.00 వరకు.
గుంటూరు: ఆగస్టు—14. ఉడిపి శ్రీ కృష్ణ భవన్. స్టేషన్ రోడ్డు. ఫోన్: 181. ఉ. 7.30 నుండి సా. 6.00 వరకు.
ఒంగోలు: ఆగస్టు— 15. హోటల్ అభిలాష. జి. టి. రోడ్డు. ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు.
నెల్లూరు: ఆగస్టు—16. శ్రీ కోమల లాడ్జి. జొన్నలగడ్డవారి వీధి, ట్రంక్ రోడ

డి.ఏ.కలిపిన వేతనాలు: హెడ్మాస్టర్ల అసంతృప్తి

రాజమండ్రి, ఆగస్టు 10: కరువుభత్యాన్ని జీతంలో కలిపి ప్రధానోపాధ్యాయుల స్కేలు నిర్ణయించెయ్యడంపై తూర్పు గోదావరిజిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం సమావేశం తీవ్ర మైన అసంతృప్తి వ్యక్తపరిచింది. ఈ విషయమై ప్రభుత్వ పునఃపరిశీలనకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

ఎస్. ఎస్. సి. పరీక్షలో నూరు శాతం ఫలితాలు తెచ్చిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులని 74 సెప్టెంబరు తరువాత రిటయిరయిన ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులు నిర్మానించిన ఈ సమావేశంలో మరొక తీర్మానం ప్రవేశపెట్టారు.

పదవక్లాసు ప్రారంభించిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఖాళీలను భర్తీచెయ్యాలని, నివిమిదవతరగతికోసం టి.ఇడి. ఉపాధ్యాయులను నియమించాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

ఎయిడెడ్ స్కూళ్లకు జీతాలు చాలా ఆలస్యంగా అందుతున్నాయి. జీతాల బిల్లులు పంపించినప్పుడు వాటిని వెంటనే పాస్‌చేసి నెలాఖరులోపుగానే ఈ బిల్లులను పాఠశాలలకు పంపించాలని విద్యాధికారులను కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సమావేశానికి శ్రీ వి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

గుంతకల్లులో పరిశ్రమల మంత్రి

గుంతకల్లు, ఆగస్టు 10: ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయమును సందర్శించారు.

దేవాలయ కమిటీవారు మంత్రిని వాద్యాలతో, అమ్మవారి దగ్గరకు తీసుకొనిపోయారు. కమిటీసభ్యులు మంత్రికి పూలమాలలు వేశారు. అమ్మవార్కి పూజలు జరిపించారు.

తదనంతరం దేవాలయంలో పట్టణ వ్యాపారస్థుల సంఘము ఆధ్వర్యమున సభ ఏర్పాటు చేశారు. సభకు వ్యాపారస్థుల సంఘ అధ్యక్షులు శ్రీ వంకదారు చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షత వహించారు. ఆహ్వానితులయిన శ్రీయుతులు ఆర్. రామచంద్రగౌడు, బి. బసవ్వ, వి. చంద్రశేఖర్‌గుప్తా, పి. బసిరెడ్డి, బుశెట్టి గోపాల్, పి. అరుణాచలం, డి. పుల్లయ్య, డి. వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, కమిటీ తరపున పూలమాలతో సత్కరించి బిడ్డారు. లయిన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ వి. దేవేంద్రప్రసాద్, పట్టణ వ్యాపారస్థుల సంఘ కార్యదర్శి శ్రీ కామిశెట్టి పుల్లయ్యగార్లు నివేదికపత్రములు సమర్పించారు. అధ్యక్షులు శ్రీ వి. చంద్రశేఖర్ గుప్తా, ఉరవకొండ సమితి అధ్యక్షులు శ్రీ డి. పుల్లయ్య, ఉరవకొండ యం. యల్.ఏ. శ్రీ బుక్కిట్ట బసవ్వ, మాజీ కౌన్సిలర్ శ్రీ యస్. వేణుగోపాల్‌గుప్తా, తదితరులు ఉపన్యసించారు. శ్రీ కామిశెట్టి పుల్లయ్య వందన సమర్పణ చేశారు.

సయామీస్ కవలలను విడదీసిన ఆపరేషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఇక్కడ రాయల్ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో సయామీస్ కవల పిల్లలను వైద్యుల బృందపు నిజయసంధి మధుర శస్త్ర చికిత్స ద్వారా వేరు చేసింది. ఆ బాలికలిద్దరూ నాభి గర్భం నుంచి బయట పడిన సమయంలో పాత్రికేయులు నన్న అతి. క్కువపోయి వున్నారు.

అయితే ఆ కవలలు బ్రతికే అవకాశాలు "50—50', అని ఆసుపత్రి ప్రతినిధి చెప్పారు. ప్రమాదం నిబేరియన్ శస్త్రచికిత్స ద్వారా వేరే ఆసుపత్రిలో నెమ్మదిగా జరిగింది.

పాలమంగళంలో బాంకు ఆవశ్యకత

పాలమంగళం, ఆగస్టు 10: హరిజనులు, గిరిజనులు, వ్యవసాయదారులు పారిశ్రామికులు వున్న ఈ ప్రాంతంలో ఒక షెడ్యూల్డ్ బాంకును ఏర్పాటు చెయ్యాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తూ— శ్రీ లక్ష్మీ మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. వెంకటమ్మ ఒక నివేదికపత్రం సమర్పించారు.

ఎక్కువగా పేద ప్రజల నివసించే ఈ ప్రాంతంలో ఒక పౌకడిపోను వెంటనే ఏర్పాటు చెయ్యాలని కలెక్టరును కోరుతూ సుందరి సమావేశంలో తీర్మానం చేశారు.

సమావేశానికి గ్రామ సర్పంచ్ శ్రీ పి. వెంకటావధాని అధ్యక్షత వహించారు. శ్రీమతి గాంధి 20 సూత్రాల ప్రణాళికను సమర్థిస్తూ సమావేశం మరొక తీర్మానం చేసింది.

4 లక్షలమందికి ఉపకార వేతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: సుమారు 4లక్షల మంది విద్యార్థులకు, తెగల విద్యార్థులకు మెట్రిక్ పై స్థాయిలో విద్య కొనసాగింపుకు ఉపకార వేతనాలు 1975—76లో అందిస్తాయి. ఈ ఉపకార వేతనాల సంఖ్యకుపరిమితి అంటూ లేదు. కోరినవా రందరకూ అర్హతలు ఉంటే అభిస్తాయి.

అల్పసంఖ్యాక భాషవర్గాల కమీషనర్ శ్రీమలి నీరో డోగ్రా నగరంలోని సచివాలయ భవనంలో యిటీవల అల్పసంఖ్యాక భాషవర్గాల ప్రతినిధులతో కలుసుకొని వారి సమస్యలను గురించి చర్చించారు.

జాతీయ వరదనిరోధకసంఘం: త్వరలో ఏర్పాటుకు చర్యలు

పాట్నా, ఆగస్టు 10: దేశంలో ఏటేటా సంభవిస్తున్న వరదల సమస్యను పరిష్కరించటానికి జాతీయ వరద నిరోధకసంఘం ఒకదానిని త్వరలో ఏర్పాటుచేయటం జరుగుతుందని బీహార్ ముఖ్యమంత్రి డా. జగన్నాథ్ మిశ్రా, నిన్న రాష్ట్ర శాసన సభలో చెప్పడంచారు.

వరద నిరోధక చర్యలపై దేశంలో యింత వరకు రు. 350 కోట్లు ఖర్చు పెట్టబడిందనీ అయితే ఇంకా వరదల భీభత్సం తగ్గటానికి మరింత ఉద్ధృతం అవుతున్నదని బీహార్‌లో వరద పరిస్థితిని గురించి అయిదుగంటలపేపు జరిగిన చర్చకు సమాధానం చెపుతూ డా. మిశ్రా తెలియజేశారు. వరదలసమస్యను జాతీయసమస్యగా అభివర్ణిస్తూ దానిని జాతీయస్థాయిలో వ్యవహరించాలని ఆయన సూచించారు.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రు. 1.5 లక్షలు బీహార్ రాష్ట్ర ఆపోర, పార నరఫరాల సంస్థనుంచి రు. 2 లక్షలు బొంబాయి కాంగ్రెస్ సహాయ నిధి నుంచి రు. 1 లక్ష, వరద బాధితుల సహాయార్థం పంపబడ్డాయని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎస్. ఎస్. పి. సభ్యులు శ్రీ భోలాప్రసాద్ సింగ్, ఒక ప్రకటనచేస్తూ శాసన సభలోని తన పార్టీ సభ్యులు ఒక వారంరోజుల జీతం వరదబాధితుల సహాయానికి విరాళం ఇస్తారని తెలిపారు.

రాష్ట్రంలోని నదుల కరకట్టులలో గండ్లు పడటానికి కారణం వరద జలాలు వత్తిడివల్ల అయిందీ, లేక వాటి నిర్వహణలో ఆలక్ష్యంవల్ల అయిందీ దర్యాప్తు చేయటానికి కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం సభ్యుడు శ్రీ బి. ఎస్. సాగ్‌తో ఏకసభ్య సంఘం ఒకదానిని ఏర్పాటుచేయటం జరిగిందని డా. మిశ్రా తెలియజేశారు.

బెంగుళూర్ పరిశోధకసంస్థ రద్దు

బెంగుళూర్, ఆగస్టు 10: బెంగుళూరులోవున్న పోస్టుగ్రాడ్యుయేట్ రిసర్చిఇన్‌స్టిట్యూట్‌ను రద్దు చేయటానికి కర్నాటక ప్రభుత్వం నిర్ణయించింది. భారత వైద్య మండలి నిర్దేశించిన ప్రమాణాలతో ఈ పరిశోధకసంస్థ దీటుగాలేని కారణంగ ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నవి.

ప్రపంచంలో చైనా నౌకాబలానికి తృతీయ స్థానం

న్యూయార్క్, ఆగస్టు 10: నౌకాబలంలో అగ్రరాజ్యాలైన అమెరికా రష్యాలతరువాత తృతీయ స్థానాన్ని ఆక్రమించేస్థితికి చైనా తన స్థాయిని పెంపొందించుకుంది.

1960వ దశాబ్దం ఆరంభంనుండీ నౌకాబలంలో చైనాది తృతీయ స్థానమేనని, పోరు విషయంలో చైనా నౌకలకు తగినంత బలం వుందనీ పాశ్చాత్య సైనిక నిపుణులు అంటున్నారు.

దక్షిణ వియత్నాం తీరాన గల పారసీక దీవులను చైనా నౌకలు అతి చురుకుగా,త్వరితంగా ఆక్రమించటాన్ని బట్టి వాటి శక్తి సామర్థ్యాలు విదితమైనాయని వారు అన్నారు.

అతివేగంగా ప్రయాణం చేయగల మిసైల్, శతఘ్ని, టార్పెడో బోట్లు చైనాకు 700 వున్నాయని, ఇందులో రష్యన్లకొమార్ బోట్లకు దీటురాగల 100 మిసైల్ బోట్లు వున్నాయనీ వారు అంచనా వేశారు. ఇవి తీరస్థ ప్రాంత రక్షణకు ప్రత్యేకంగా నిర్మించబడ్డవి. చైనీయులు స్వంత డిజైనుతో70 టార్పెడో బోట్లుకూడ తయారు చేశారు.

షెల్ కంపెనీతో బంగ్లా ఒప్పందం

ఢాకా, ఆగస్టు 11: షెల్‌నూనెకంపెనీకి సంబంధంవున్న బంగ్లాదేశ్‌లోని నూనెగనులన్నిటి విషయంలో బంగ్లాదేశ్ కంపెనీనుండి నూరుశాతం యాజమాన్యాన్ని, పూర్తి హక్కులను స్వీకరించింది.

ఇందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం షెల్ కంపెనీలమధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు నిన్న ప్రకటింపబడింది. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్ ప్రభుత్వం షెల్‌కంపెనీకి కొంత మొత్తాన్ని పరిహారం క్రింద చెల్లిస్తుంది. ప్రభుత్వం అచ్చితంగా ఎంత మొత్తాన్ని చెల్లిస్తుందో తెలపబడలేదు.

భవిష్యత్తులో నూనెగనులకు సంబంధించిన కార్యకలాపాలను బంగ్లాదేశ్ నూనెగనుల కంపెనీ నిర్వహిస్తుంది. ఇది నూటికి నూరుపాళ్ల ప్రభుత్వ యాజమాన్యంకల కంపెనీ.

ప్రస్తుత కంపెనీ ప్రధాన నిర్వాహకుని క్రింద పనిచేస్తున్న ప్రస్తుత యాజమాన్యం కొనసాగుతుందని ప్రభుత్వ ప్రకటన తెల్పింది.

పారిశ్రామిక దేశాలతో ఇంధన శక్తిపై సంప్రతింపులు

జెనీవా, ఆగస్టు 11: ఇంధన శక్తి గురించి పారిశ్రామిక దేశాలతో చర్చలు పునఃప్రారంభం చేసే విషయమై తృతీయ ప్రపంచానికి చెందిన 6 దేశాలు నిన్న నిక్కడ సంప్రతింపులు జరిపాయి. అవి: భారత్, అల్జీరియా, వెనిజులా, బ్రెజిల్, ఇరాన్, అరేబియా. గత ఏప్రిల్‌లో పారిశ్రామిక దేశాలతో చర్చలు దశలవారీగా జరిగాయి.

ఈ సమావేశం లాంఛన మయినట్టిదే నని ఇందులో పాల్గొన్నవారు చెప్పారు. అంతర్జాతీయ సహకారానికి సంబంధించిన ఇతర విషయాలు గురించి కూడా తృతీయ ప్రపంచ ప్రతినిధులు తమ చర్చలలో ప్రస్తావించవచ్చునని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఈ ఆరుదేశాల ప్రతినిధులతోపాటు జయిరీ ప్రతినిధి కూడా పాల్గొనవచ్చు. నేటితో ఈ సమావేశాలు ముగియగలవు.

ఏప్రిల్ సమావేశం పారిస్‌లో ఫ్రాన్సు చొరవపై ఏర్పాటు చేయబడింది.

యు.పి. గ్రామాల్లో వెట్టిచాకిరి చేయనికూలీలపైఅత్యాచారం

గోరక్‌పూర్, ఆగస్టు 10: నిర్బంధంగా పనిచేయటానికి నిరాకరించారనే కారణంగా నరవుని, పాలీ, బుడాహల్ గ్రామాలలో రెండు గుడిసెలు తగులబెట్టబడ్డాయనీ, కొందరు వ్యవసాయ కూలీలు అత్యాచారానికి గురి అయినారనీ పోలీసులకు అందిన ఫిర్యాదులనుబట్టి తెలియ వచ్చింది.

ఒక మాజీ జమీందారు పొలాల్లో కలుపు పని చేయటానికి నరవురీ గ్రామానికి చెందిన ఒక వ్యవసాయకూలీ కుమార్తె నిరాకరించిన మీదట, వారి గుడిసె దగ్ధంచేసి, ఆ కూలీపై అత్యాచారానికి ఒడిబట్టినట్లు ఆరోపించబడింది.

పాలీ గ్రామంలో గూడా మాజీ జమీందారు పొలాల్లో నిర్బంధంగా పని చేయటానికి ఒక హరిజన కూలీ కుటుంబానికి చెందిన స్త్రీలు ఒప్పుకొనలేదనే కారణంగా ఆ హరిజన కూలీని కొట్టి, వారి గుడిసె తగులబెట్టినట్లు చెప్పబడుతున్నది.

బుడాహల్ లనే యింకొక గ్రామంలో ఒక ఆడకూలీ, మాజీ జమీందారు పొలాల్లో కలుపు పని చేయటానికి నిరాకరించినందుకు అసభ్యంగా మాట్లాడి, ఆమె దుడాను ఎత్తుకొని పోయారని పోలీసులకు అందిన సమాచారాన్నిబట్టి తెలియవచ్చింది.

వీరందరికీ మామూలుగా యిస్తున్న కూలీ కంటే తక్కువ కూలీలకు పని చేయవలసినదిగా అడిగినమీదట కూలీలు ఆ విధంగా పని చేయటానికి నిరాకరించారని చెప్పబడుతున్నది.

బొంబాయిలో టెలిఫోన్ కనెక్షన్ల కోసి వేత

బొంబాయి, ఆగస్టు 10: నగరంలో బదు టెలిఫోన్లకు, పరిసరాలలో రెండింటికి కనెక్షన్లు నిన్న కోసివేయబడినవి. విదేశీ ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ నిరోధచట్టం క్రింద ఈ చర్య తీసుకోబడింది. ఇవి బాబూభాయి ఎన్. మెహతాకు చెందినవి. ఇతను రెండు నెలలుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నాడు.

అత్యవసర పరిస్థితి ప్రకటన పిదప....

ప్రభుత్వరంగం సంస్థలలో ఉత్పత్తి బాగా పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రభుత్వ రంగం సంస్థలలో ఉత్పత్తి గత నెలలో రు. 16 కోట్లు పైచిలుకు పెరిగింది. జూన్‌లో రు. 43 కోట్ల విలువకు ఉత్పత్తులు జరిగాయి.

అత్యవసర పరిస్థితి ప్రకటన ఫలితంగా 'క్రమశిక్షణ, విశ్వాసం' వాతావరణం ఈ అభివృద్ధికి దోహదం చేసిందని పరిశ్రమలు—పారిశ్రామికశాఖ అభిప్రాయపడింది.

ఈ ఏడాది ఏప్రిల్ —జులై కాలానికి మొత్తం జరిగిన ఉత్పత్తి విలువ రు. 171 కోట్లు. ఇది నిరుడు ఇదే కాలంలో జరిగిన ఉత్పత్తిలో పోల్చితే 32 శాతం అధికం.

భారీ పరిశ్రమల విభాగం క్రింద వున్న పరిశ్రమలలో ఈ ఏడాదికి జరుగవలసిన ఉత్పత్తి రు. 725 కోట్లు నుంచి రు. 800 కోట్లకు పెంచారు.

పారిశ్రామిక అభివృద్ధి విభాగం క్రింద వున్న సంస్థలలో ఏప్రిల్—జూన్ కాలానికి జరిగిన ఉత్పత్తి విలువ నిరుటితో పోలిస్తే 41.83 శాతం పెరిగింది.

నేసే మిల్లుల ఉత్పాదక శక్తి 30 వేల టన్నుల నుంచి 70 వేల టన్నులకు పెంచబడింది. కేరళలో న్యూస్‌ప్రింటు ప్రాజక్టు గురించి హిందూస్తాన్ పేపర్ కార్పొరేషన్ పనులు ప్రారంభించింది. 1978 అక్టోబరులో ఉత్పత్తి మొదలవుతుంది. నాగభూమిలో పేపరు మిల్లు 1977 లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

పారిశ్రామిక అభివృద్ధి డైరెక్టరేట్ జనరల్ ఒక స్వతంత్రశాఖ పథకాన్ని ప్రతి పరిశ్రమకు విడిగా రూపొందించింది. ఏ రంగంలో ఉత్పత్తి జరగాలో నిర్దేశించింది. ముడి సరుకులు, ఇంకా ఇతర సాధన సామగ్రి సమకూర్చడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఏ పరిశ్రమలో ఉత్పాదక శక్తిని తక్కువగా వినియోగం చేస్తున్నారో గుర్తించబడింది. వారితో సంప్రతింపులు సమాన్య స్థాయిలో ప్రారంభమయినవి.

కలకత్తా టెలివిజన్ కేంద్రానికి ప్రారంభోత్సవం

కలకత్తా, ఆగస్టు 10: దేశంలో మారుమూల ప్రాంతాలలో సైతం టెలివిజన్ కార్యక్రమాలు చూసించే రోజు ఇక ఎంతో దూరంలో లేదని రేడియో—సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న నిక్కడ టెలివిజన్ కేంద్రానికి ప్రారంభం జరిగిన సందర్భంలో సూచించారు.

టెలివిజన్ కార్యక్రమాలు ఇప్పుడు ఉపగ్రహ టి. వి. కార్యక్రమం ద్వారా 2400 గ్రామాలలో చూసబడుతున్నవని చెప్పారు. ఈ ప్రక్రియ దేశాభ్యున్నతికై సాగించబడుతోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే ప్రారంభోత్సవం గావించారు. అత్యాధునికమయిన హంగులు అన్నీ ఈ కేంద్రానికి సమకూర్చ బడినవి.

ఢిల్లీ, బొంబాయి, శ్రీనగరులలో ఇదివరకే టి. వి. కేంద్రాలు న్నాయి. ఇప్పుడిది నాలుగవది.

సిన్నార్ తాలూకా జనసంఘ్ రద్దు

నాసిక్, ఆగస్టు 10—నాసిక్ జిల్లా సిన్నార్ తాలూకా జనసంఘంశాఖ రద్దు చేయబడింది. తాలూకాశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. బి. అహిర్, ఉపాధ్యక్షుడు శ్రీ వరందల్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వీరిరువురూ ఒక ప్రకటనచేస్తూ ప్రధాని శ్రీమతి గాంధీతోనూ, ఆమె ఆర్థిక కార్యక్రమంలోనూ పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

పారిశ్రామికరంగంలో ఉత్పత్తి పెరుగుదలకు కృషి

జైపూర్, ఆగస్టు 10: ఈ ఏడాదికి పారిశ్రామికరంగంలో 8 శాతం పెరుగుదల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్రపరిశ్రమలు — సహాయశాఖ మంత్రి శ్రీ టి. ఎ. పయి నిన్న నిక్కడ వెల్లడించారు. లైసెన్సుల ప్రకారం సరుకుల ఉత్పత్తి చేయలేని పరిశ్రమలను ప్రశ్నించడం జరుగుతుందని చెప్పారు.

జైపూర్ అభివృద్ధిమండలి ఏర్పాటు చేసిన పారిశ్రామిక అభివృద్ధి సమావేశం ప్రారంభం చేస్తూ పారిశ్రామికరంగంలో క్రమశిక్షణ అవశ్యకత గురించి శ్రీ పయి నొక్కి చెప్పారు. దేశప్రజల కోసమే తమ ఉనికి అనే సత్యాన్ని వాణిజ్య, పరిశ్రమల రంగాలలోని చిన్న పెద్ద అందరూ గుర్తించినపుడే పరిస్థితులు మార్పు చెందగలవని అన్నారు.

చిన్న తరహా వాణిజ్యం, పరిశ్రమల ప్రయోజనాలను గమనించే నిమిత్తం విడిగా శాసనం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీ పయి తెలియజేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

గానశాస్త్రంపై సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: గానశాస్త్రాన్ని గురించి అక్టోబర్ మూడవ వారంలో బెంగుళూర్‌లో ఒక చర్చా వేదికను సంగీత నాటక అకాడమీ ఏర్పాటు చేస్తున్నది.

ఈ సదస్సు ముఖ్యంగా సంగీతోపాధ్యాయులకు, సంగీతంలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఉద్దేశించబడిందని, అకాడమీ, పత్రికలకు జారీచేసిన ఒక ప్రకటన పేర్కొన్నది.

బెంగుళూర్ విశ్వవిద్యాలయానికి చెందిన నృత్య, నాటక, సంగీత విభాగం సహాయ సహకారాలతో యీ సదస్సు ఏర్పాటు చేయబడుతున్నది.

బాలుని దుర్మరణం

పూనా, ఆగస్టు 10: ఇక్కడ మూతా నదిలో నిన్న ఒక బాలుడు ఈత కోసం దుమికి మునిగిపోయాడు. ఈ నది నగరం గుండా ప్రవహిస్తూ వుంటుంది.

కస్టమ్స్ అధికారుల దాడిలో లక్షల విలువచేసే బంగారం డాకుమెంట్లు స్వాధీనం

విజయనగరం, ఆగస్టు 10: కస్టమ్స్ అధికారులు, సెంట్రల్ ఎక్సైజుజు అధికారులు ఉమ్మడిగా ఇక్కడ పారిశ్రామికుడు, స్థానిక కోపరేటివ్ బాంకు సభ్యుడు అయిన పీతల వెంకటరమణరావు యింటి మీద దాడి చేశారు.

ఈ దాడిలో రు. 70 వేలు నగదు, రు. 5500 విలువ చేసే 102 గ్రాముల బంగారం, అర కిలో తూకంగల బంగారు ఆభరణాలు, మరో లక్ష రూపాయల మేరకు డాకుమెంట్లు లభించాయి.

అకస్మికంగా జరిపిన ఈ దాడికి లిసెన్సింట్ కలెక్టరు శ్రీ ఎం. ధర్మయ్య అధ్యక్షత వహించారు.

జవజీవాలతో జీవితంలో ఉపయోగపడేదే కవిత

నందికొట్కూర్ సాహిత్యగోష్ఠిలో వివరణ

నందికొట్కూరు, ఆగస్టు 10: నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సాహితీ సాంస్కృతిక కార్యక్రమములకు శాసన సభ్యుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. పుల్లయ్య శర్మ అతిథులకు స్వాగతం పలికారు. తెలుగు లెక్చరర్ శ్రీ వి. శేషభణేశ శర్మ కళాశాల సాహితీ సాంస్కృతిక కార్యక్రమములను గూర్చి నివేదికను సమర్పించారు. కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కుమారి సి. హెచ్. జోషి కృపాబాయి, కళాశాల మాగజైన్— క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

గజెటెడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ రామచంద్ర పిల్లై మాట్లాడుతూ, కవితలో జవం— జీవం ఉండాలనీ, అది వాస్తవిక జీవితంలో ఉపయోగపడేదిగా ఉండాలనీ అన్నారు. జిల్లా పరిషత్తు డిప్యూటీ సెక్రెటరీ శ్రీ రామదాసు కూడా ప్రసంగించారు.

శ్రీ గడియారం రామకృష్ణ శర్మ తమ సారస్వతోపన్యాసంలో దేశ భాషలందు తెలుగు లెస్స అనే అంశమును సోదాహరణంగా వివరించారు.

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థులు రచనాశక్తిని వ్రశంసిస్తూ, వారంతా చక్కని రచయితలుగా విమర్శకులుగా తయారు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థి సారస్వత సంఘ కార్యదర్శి శ్రీ జి. సుధాకరరావు వందన సమర్పణ చేశారు.

వ్యాయామ విద్యా సంఘ సమావేశం

ఆత్మకూరు, ఆగస్టు 10: స్థానిక జిల్లా పరిషత్ హాలులో కర్నూలుజిల్లా వ్యాయామ సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. కార్యదర్శి శ్రీ పాపారాయుడు వార్షిక నివేదికను సమర్పించారు.

జిల్లాలో వ్యాయామ శిక్షణ పైన, వ్యాయామ ఉపాధ్యాయుల స్థితిగతులపైన శాసనమండలి సభ్యులు శ్రీ పి. భుజంగరావు ఉపన్యసించారు.

వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామని జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ కె. సి. రామదాసు, సెకెండరీ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. రామచంద్రపిల్లై ప్రసంగించారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన పిదప....

అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి

సి.జె హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు 600 002, కలకత్తా 700 001

SAA/CJH/1191

మరణం

మాతృశ్రీ

శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ చౌదరిగారు 5.8.75 ఉదయం గుంటూరులో స్వర్గస్థులైనారు. తేది 11.8.75 సోమవారం గుంటూరు చంద్రమౌళినగర్ 5వ లైనులో మా స్వగృహమందు పెద్దకర్మ జరుగును.

ఇట్లు,

బంధువులు: కొడాలి అప్పయ్యచౌదరి బి.ఎస్సి
కొడాలి ఆంజనేయులు, బి.ఇ.
డా. కొడాలి కృష్ణారావు ఎం.డి.సిహెచ్.డి
కుమార్తె: నల్లపాటి అంజమ్మ, ఎం.ఏ.
కోడళ్లు: కొడాలి అతిత కుమారి
కొడాలి రామయోగిని
డా. కొడాలి భారతి, ఎం.ఎస్.
అల్లుడు: నల్లపాటి కోటేశ్వరరావు బి.ఎ.బి.ఎల్

ప్రకటన

మా ధరా,

మీ తండ్రిగారు రాస్తున్నది ఏమనగా, నీ పుత్రరం అందినది. కావున వెంటనే యింటికి రావలసినది.

వి. రాధాకృష్ణా రావు,
బాపట్ల.

ప్రకటన

మాచే తయారుగుచున్న 100 శాతం వాటర్‌ప్రూఫ్ టార్పాలిన్లు, రెక్సిన్, హాస్ పైపులు, ఫిల్టర్‌క్లాత్, కెమికల్ కాన్వాస్ మరియు మోటార్‌సైకిల్, స్కూటర్ కారు కవర్లు వగైరాలకు ఆర్డర్లు బుక్ చేయుటకు ధారాళమైన కమీషనుపై గాని లేక రు.750 జీతము పద్ధతిపై గాని అనుభవం గల, చురుకైన వ్యక్తుల నుండి దరకాస్తులు కోరబడుచున్నవి. వయసును, అనుభవం తెలుపుతూ దరకాస్తులు పంపవలెను.

Noble Tarpaulin Traders
Post Box No. 229
Davangere-577002
(Karnataka)

ఆంధ్ర లయోల కళాశాల

విజయవాడ-520008

బి. ఏ. స్పెషల్ తెలుగు, స్పెషల్ఇంగ్లీషు ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడలో బోధించబడును. ఇంటర్మీడియెట్ విద్యార్థులు స్పెషల్ తెలుగు మరియు స్పెషల్ ఇంగ్లీషు చదివియుంటేఘా మరియు లిటరేచర్ చదువుటలో ఆసక్తిగల ఇతర విద్యార్థులు బి.ఏ. కోర్సుకు దరకాస్తు చేయవచ్చును.

బి. ఎస్సి. మెయిన్ : మాథెమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ మరియు బి. కాం. కోర్సులు గలవు.

ప్రాస్పెక్టసు, దరకాస్తు ఫారములన కళాశాల ఆఫీసులో రు 3—50లు చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన దరకాస్తులు ఇంటర్మీడియెట్ మార్కులు వచ్చిన వెంటనే దాఖలు చేయవచ్చును.

ప్రిన్సిపాల్

ప్రకటన

తి కృష్ణా డిస్ట్రిక్టు కోఆపరేటివు మార్కెటింగు సొసైటి లిమిటెడ్, విజయవాడ, వేలం నోటీసు తేది 7—8—1975

తి కృష్ణాడిస్ట్రిక్టు కోఆపరేటివు మార్కెటింగు సొసైటి లిమిటెడ్, విజయవాడవారు ప్రసిదంపాడు కోఆపరేటివు రైసు మిల్లు ఆవరణలో నిర్మించబడిన బి. సి. షిట్సు షెడ్‌ను 29.8.75 వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

సదరు షెడ్‌ను 10 టన్నుల బి. సి. షిట్సు మరియు మారుజాతి కర్రతో తయారుచేసిన ట్రెస్సులతో నిర్మాణము చేయబడినది.

మిగతా వివరములకు శ్రీ లక్ష్మీటాకీస్ (గవర్నరుపేట) ఎదురుగల మా ఆఫీసు పని దేయు సమయమందు విచారించగలరు.

(సం) ఆడుసుమల్లి సూర్యనారాయణరావు, ప్రెసిడెంటు.

మన్నికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రెండ్స్, బియస్సి, సియస్సి ట్రూట్ బ్రాండ్ చెప్పులకు ఫ్రెండ్స్ షూకంపెనీకి దయచేయండి.

అమ్మకము

సినిమాహాల్లువారికి, షో తూములు వారికి, ఇరిగేషన్ యజమానులకు, హాస్టిటల్ వారికి, ఫర్నిచర్‌వారికి, కాతేజీల వారికి, కాంట్రాక్టర్లు వారికి, టీకు, ప్లైవుడ్‌తో అమర్చబడిన డోర్సు, అన్ని మందములు, అన్ని సైజులు, అతి తక్కువ రేట్లతో హోల్‌సేలుగా అమ్మబడును. నవరంగ్ ఇంటర్‌స్ట్రీస్ నవరంగ్ టాకీసు వద్ద, విజయవాడ—2.

స్వయంగా నేడే చూడండి.

కడప జిల్లా

కె. సి. కెనాలు ప్రాంతంలో ప్రపంచ ఖ్యాతి గాంచిన

మిట్సుబిషి

పవర్ టిల్లర్ మీద ప్రదర్శన

తేదీలు మరియు ప్రదేశాల వివరాలకు

శ్రీ రాం స్టీల్సు

ఇండస్ట్రియల్ ఎస్టేట్, ప్రొద్దుటూరు వారిని సంప్రదించండి.

ఇండియా గ్యారేజి

34, మౌంట్‌రోడ్, మద్రాసు-2 | 27-22-37, జె. డి. హాస్పిటల్ రోడ్, విజయవాడ-2

అగ్రికల్చరల్ మార్కెటు కమిటి

మచిలీపట్నం

టెండరు నోటీసు

మచిలీపట్నం అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ యార్డులో ఈ దిగువ మదహరించిన పనులు చేయుటకు వేరు వేరు సీలు వేసిన టెండర్లు పి.డబ్ల్యు. డి, ఆర్&బి. పబ్లిక్ హెల్త్ లేక కాంట్రాక్టర్లు నుండి తేది 27—8—75 మధ్యాహ్నం 2 గంటలవరకు అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ సెక్రటరీ వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని మార్కెటు కమిటీ కార్యాలయంవద్ద తీసుకొనబడును. అదే రోజు మ.3 గంటలకు సదరు టెండర్లు అప